## ట్రంప్ కాన్వాయ్ ఎఫెక్ట్

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు అమెరికా పర్యటనలో ఓ విచిత్రమైన అనుభవం ఎదురైంది. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాధినేతలలో ఒకరైన ఆయన్ను న్యూయార్క్ నగర పోలీసులు నడిరోడ్డుపై అడ్డుకున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాన్వాయ్ వెళ్తున్న కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక






సూర్యాపేట | గురువారం | 25-09-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:194 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### ప్రజా ఉద్యమాలతో ప్రభుత్వం

# మెడలు వంచాలి

- ఏ సందర్భం వచ్చిన ప్రభుత్వానికి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండండి
- యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాటలో మరణించిన పాతులోతు దస్సి కుటుంబానికి మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శ

**అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 24(నిజం న్యూస్)**

యూరియా కోసం లైన్లో నిలబడి జరిగిన తోపులాటలో మరణించిన అడుదేవులపల్లి మండల పరిధిలోని గోనియా తండా గ్రామానికి చెందిన పాతులోతు దస్సి కుటుంబాన్ని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కమిషన్ల ప్రభుత్వం అని అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునేలాగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏ సందర్భం వచ్చిన ప్రభుత్వానికి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలు మళ్లీ మోసపోవద్దని అన్నారు. యూరియా కోసం మహిళలు లైన్లో నిలబడటం ఏంటని ఇంతకన్నా సిగ్గుచేటు ప్రభుత్వానికి ఇంకొకటి ఉండదని ఘాటు వ్యాఖ్యలు చేశారుప్రజలు కేసీఆర్ ఇచ్చిన కనీస వసతులను కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు.

### ఆల్మట్టి ఎత్తు పెంపును

# అడ్డుకుని తీరుతాం

## కృష్ణాలో 70% వాటా మనదే

- కృష్ణా ట్రైబ్యునల్‌లో మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో తెలంగాణ తుది వాదనలు
- నదీ జలాల్లో హక్కుల కోసం రాజీలేని పోరు
- సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నిజం చెప్తుతాం) :**

కృష్ణా జలాల్లో తెలంగాణకు 70శాతం వాటా కావాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా రావాలని కృష్ణా జలా ల వివాదాల ట్రైబ్యునల్? (కేడబ్ల్యూడీటీ-2) ముందు తెలంగాణ వాదనలు వినిపిస్తోందని, మొత్తం 1050 టీఎంసీలలో దాదాపు 70శాతం అంటే 763 టీఎంసీలను రాష్ట్రానికి కేటాయించాలని ఆయన కోరారు. మంగళవారం ఢిల్లీలో మళ్లీ ప్రారంభమైన కృష్ణా ట్రైబ్యునల్ విచా రణలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. ఈ కేసు చివరి దశకు చేరుకుందని, ఫిబ్రవరి నుంచి తెలంగాణ తుది వాదనలు వినిపిస్తున్నదని చెప్పారు. ఈ విచారణ సెక్షన్- 3 రిఫ రెన్స్ కింద జరుగుతున్నదని, అన్ని పిటిషన్లు పూర్తయ్యాయని కొన్ని నెలలుగా సీనియర్ అడ్వకేట్ ఎస్.వైద్యనాథన్ తెలంగాణ తరఫున వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు.ఆయనకు మూడు రోజుల సమయం కేటాయించినట్లు తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్ ముందు స్వయంగా నీటి పారుదల శాఖ మంత్రి హాజరుకావడం బహుశా దేశంలో ఇదే మొదటి సారి అయి ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో సీరియస్‌గా తీసుకుంతుందో అర్థం అవుతుందని పేర్కొన్నారు.




### తెలంగాణకు భారీ వర్ష

# హెచ్చరిక

- వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- తెలంగాణ మీదుగా ఒడిశా వరకు విస్తరించి ఉన్న ఒక ద్రోణి
- ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**హైదరాబాద్,సెప్టెంబర్24,(నిజం చెప్తుతాం)**

తెలంగాణలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో జనజీవనం స్తంభించింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం, వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం




### విశాఖకు మరో

# ఐటీ దిగ్గజం

- 12,000 ఉద్యోగాలతో యాక్సెంచర్ రాక
- ప్రభుత్వానికి దరఖాస్తు.. ఎకరా 99 పైసలకే 10 ఎకరాల లీజు అభ్యర్థన

**అమరావతి,సెప్టెంబర్24,(నిజం చెప్తుతాం)**

ఏపీలో ఐటీ హబ్‌గా ఎదుగుతున్న విశాఖపట్నం తీరానికి మరో అంతర్జాతీయ టెక్ దిగ్గజం రాబోతోంది. ప్రపంచ ప్రఖ్యాత టెక్ కన్సల్టెన్సీ సంస్థ 'యాక్సెంచర్' వైజాగ్‌లో తన కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతోంది. ఇక్కడ భారీ క్యాంపస్ ఏర్పాటు చేసి, సుమారు 12,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించాలని యోచిస్తున్నట్లు ప్రతిపాదించింది.

### కృష్ణా జలాల వాటాపై సీఎంది ఒక మాట..

# మంత్రిది మరోమాట



- కాంగ్రెస్ తీరు.. హంతకుడే సంతాప సభ పెట్టినట్లుంది
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే టి హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్24,(నిజం చెప్తుతాం)**

కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నీటిపారుదల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే టి హరీష్ రావు(%ఝతీఅంష్ట్ర ఝశీ% ) బుధవారం విమర్శించారు. కాంగ్రెస్ తీరు.. హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఉందని హరీశ్ రావు ఆరోపించారు. కృష్ణా జలాల వాటాపై సీఎంది ఒక మాట.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిది మరోమాట అన్నారు. నీళ్ల గురించి సీఎం, మంత్రికి బేసిక్, బేసిన్లు తెలియదని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అవగాహన లేని సీఎం, నీళ్ల మంత్రి ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్.. ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అని మండిపడ్డారు.

### గ్రూప్-1 ర్యాంకర్లకు

# ఊరట

- టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట
- తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా

## సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు




**హైదరాబాద్,సెప్టెంబర్ 24,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్ 1 వివాదంపై హైకోర్టు డివిజనల్ బెంచ్ సంచలన తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 15కు వాయిదా వేసింది.గ్రూప్ 1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ విచారించింది. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది.దీనిపై టీజీపీఎస్సీ హైకోర్టులో అప్పీల్ చేయగా డివిజనల్ బెంచ్ ఈ రోజు విచారించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### హైకోర్టులో జగన్

# పిటిషన్

## స్పీకర్ అయ్యన్న, మంత్రి పయ్యావులకు నోటీసుల జారీ

- స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌ను సవాల్ చేసిన జగన్
- పాత పిటిషన్‌ను కూడా దీంతో కలపాలని ఆదేశం




**అమరావతి,సెప్టెంబర్24,(నిజం చెప్తుతాం)**

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ వైసీపీ అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.విచారణ సందర్భంగా, ప్రతివాదుల జాబితాలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి ప్రసన్నకుమార్‌కు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది

### జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యసభ ఎన్నికలకు

# మోగిన నగారా


- 2021 నుండి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలను భర్తీ చేయడానికి ద్వైవార్షిక ఎన్నికలు
- అక్టోబర్ 24న నిర్వహించనున్నట్లు ప్రకటించిన భారత ఎన్నికల సంఘం

## - పోలింగ్ ముగిసిన గంట తర్వాత అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్24, (నిజం చెప్తుతాం)**

జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యసభ ఎన్నికలకు నగారా మోగింది. జమ్మూ కాశ్మీర్ నుండి 2021 నుండి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలను భర్తీ చేయడానికి ద్వైవార్షిక ఎన్నికలు అక్టోబర్ 24న నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది. పోలింగ్ ముగిసిన గంట తర్వాత అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. షెడ్యూల్‌ను ప్రకటిస్తూ, మునుపటి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్ (శాసనసభతో కూడినది), లడఖ్ (శాసనసభ లేకుండా) కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, ప్రస్తుత జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి కేటాయించిన సీట్లను భర్తీ చేయడానికి ఎన్నికైనట్లు భావిస్తారు.



### ప్రకాశం బ్యారేజీకి

# మళ్లీ వరద

- ప్రకాశం బ్యారేజీ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.11 లక్షల క్యూసెక్కులు
- ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 4 లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి

**సెప్టెంబర్24,(నిజం చెప్తుతాం)**

తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. గత నెలలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని నీటి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. మళ్లీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం





**- రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డా:రావుల మాధవ రెడ్డి**

చౌటుప్పల్,సెప్టెంబర్24 ( నిజం చెబుతాం ): చౌటుప్పల్ మండలం పరిధి చిన్న కొండూరు గ్రామానికి చెందిన ఎలుకరాజు సత్యనారాయణ అనారోగ్యంతో మరణించారు.మరియు మండలంలోని దేవాలయం గ్రామానికి చెందిన ఎస్.కె రంజాన్ అనారోగ్యంతో చనిపోయారు.వీరి కుటుంబాలకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ట్రస్ట్ సభ్యులు ఎంఏ ఖయ్యూం,నల్ల నరసింహ ల చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ.. నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బక్క శ్రీనాథ్,తీగుళ్ల చంద్రయ్య,బాలరాజు,బొమ్మ మైసయ్య,వరకాంతం జంగారెడ్డి,పన్నాల రాజిరెడ్డి,వర్కాల మహేందర్,సరిగ శ్రీనివాస్,బొంగు సాయికుమార్, రసాల జంగయ్య,చీమల లింగయ్య,ఎస్.కె హాజరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై నాలుగు గంటలు రైల్వే ప్లాట్ఫారంమే ఆమె అనాధ జీవితం



గార్ల, సెప్టెంబర్ 24, నిజం న్యూస్: - మండల కేంద్రమైన గార్ల పట్టణ కేంద్రం పుట్ట కోట బజారుకు చెందిన, గార్ల రైల్వే స్టేషన్ లో ఉంటున్న అనాధరాలు జయశ్రీ తనను దయార్ద్ర హృదయులైన దాతలు ఆదుకోవాలని వేడుకుంటుంది. ప్రస్తుతం అనాధగా మారిన జయశ్రీ, ఒకవైపు కుటుంబం, పేరెంట్స్ ని కోల్పోయి, మరోవైపు మెట్టినిల్లు భర్త జార్జి గార్ల మండలం, గ్రామం ముల్కనూరు, వారికి దూరమై, గార్ల రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాంపై సుమారు రెండు సంవత్సరాల నుంచి 24 గంటల పాటు బ్రతుకు సన్నగిల్లి గుర్తు పట్టని స్థితిలో అనాధగా జీవనం సాగిస్తున్న, అనాధరాలు జయ శ్రీ పరిస్థితి గమనించి వజ్రం నాగేశ్వరరావు ప్రముఖ రచయిత, కవి, స్పీకర్, స్పందించి, చలించి, బుధవారం ఆమె చెంతకు చేరి రెండు చీరలు, టవల్, రెండు చెద్దర్లు, ఐదు వందల నగదును అందజేశారు. దయామయులైన దాతలు ఆదుకుంటారని మనసు పూర్వకంగా అనాధరాలైన జయశ్రీ వేడుకుంటున్నది.ఈ కార్యక్రమంలో కందునూరి ఈశ్వర్ లింగం, మాలోత్ శాంతి కుమార్, జాన్ ఖాన్, భూక్య నాగేశ్వరరావు, పళ్ళ నరసయ్య, పిల్లల మర్రి వీరస్వామి, రాజశేఖర్, పిడమర్తి సిద్ధార్థ, యాకూబ్ పాషా, తోడేటి శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 24: భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఈ ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సింగరేణి, మునిసిపల్, పోలీసు అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి క్రిష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత, ఆరోగ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంబేద్కర్ స్టేడియంలో గతేడాది జరిగిన దసరా ఉత్సవాల్లో కొంతమంది అల్లరి మూకలు గొడవ చేశారని, ఈసారి అలాంటి గొడవలు జరగకుండా పోలీసు అధికారులు తగిన భద్రత ఏర్పాటు చేసుకోవాలని పోలీసులకి సూచించారు. ఉత్సవాలు ప్రజాస్వామ్య పండుగలా అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.

# సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 24: సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి కృష్ణ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో సింగరేణి వర్క్ పీపుల్ మరియు గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్ పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా, ప్రతీ సింగరేణి ఉద్యోగి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలంటే ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. సింగరేణి ఉద్యోగులు క్రీడలపై ప్రత్యేక దృష్టి పెడితే ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటారని ఎమ్మెల్యే సూచించారు. మన భూపాలపల్లి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ కేటగిరిల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు తదితరులు ఉన్నారు.

# అది పల్లె దావకాన, లేక,వర్షంలో తడిసి ముద్దయ్యే దావకాన.




గార్ల, సెప్టెంబర్ 24, నిజం న్యూస్: - మండల కేంద్రమైన గార్ల లోని ప్రభుత్వ హాస్పిటల్ అయిన పల్లె దవాఖాన, సుమారు ఒక సంవత్సరం క్రితం నిర్మాణం చేశారు. ఒక సంవత్సరం కే గోడ పగుళ్ళు, క్రాకులు, పగిలిపోవడం, వర్షం వస్తే గోడల నిండా స్లాబ్ నుండి నీళ్లు కారణం రావడం నాలుగు నెలల నుండి ఈ విధంగా ఉండటం వలన పేషెంట్లు మరియు రోజువారి ఉద్యోగం చేసే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షం వస్తే మొత్తం నీటితో నేలమట్టం నిండిపోతున్నది. గతంలో జిల్లా అధికారులకు ఐటిడిఏ అధికారులకు కూడా సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. అయినను ఇంతవరకు బాగు చేయడం గాని జరగడంలేదని పేషంటు వాపోతున్నారు. కొన్ని రోజులకు కూలిపోయే పరిస్థితి కూడా ఉన్నట్లు చెబుతున్నారు. కావున వెంటనే పరిశీలించి పకడ్బందీగా నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ



రామగుండం సెప్టెంబర్ 24,( నిజం న్యూస్) సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు, ఉత్తర్వుల విడుదల సింగరేణి భవన్, సెప్టెంబరు,24,2025 సింగరేణి సంస్థలో.. బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ..190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి -1గా, క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది.2024 డిసెంబర్ 31 మరియు అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే..190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను,జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్,డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం,ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది.ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్),ఐ ఆర్ %డ% పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఏరియాల వారీగా: రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా.. క్రమబద్ధీకరించటం జరుగుతుంది.అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి,శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 %డ% అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1లో 156 మందికి,మందమర్రిలో 64 మందికి,కార్పోరేట్ లో 21 మందికి,కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి,బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి,ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా.. క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

# యూరియా అక్రమ రవాణా పై పటిష్ట నిఘా పెట్టాలి

**- వ్యవసాయ అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 24: భూపాలపల్లి జిల్లాలో యూరియా అక్రమ రవాణా పై పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారిగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు.పి.ఏ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనికీలు చేపట్టాలని, ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.యూరియా కు కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందని భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా అలాగే సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. రైతు బీమా క్లెయిమ్స్ లో జాప్యం జరుగకుండా సత్వరమే విచారణ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అవసరమైన యూరియా కొరకు నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలి





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం సెప్టెంబర్ 24,( నిజం న్యూస్)పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు,గురుకుల పాఠశాల,రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు.మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో.. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్,కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్,టైల్స్,అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు.గురుకుల పాఠశాలలో..డార్మెటరీ మరమతు పనులు చేపట్టాలని,లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని,వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు.బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్,మంథని ఏఈ పిఆర్ అనుదీప్,రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు జన్ను శ్రీనివాస్‌కు టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఈసీ సభ్యత్వం

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 24(నిజం న్యూస్)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (%టిజెఎఫ్%) వరంగల్ జిల్లా ఈసీ మెంబర్‌గా %గూ%7 న్యూస్ జర్నలిస్టు జన్ను శ్రీనివాస్ ఎన్నికయ్యారు.వరంగల్ శివనగర్ సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన 3వ రాష్ట్ర మహాసభలో ఆయనను ప్రత్యేకంగా గుర్తించి ఈసీ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడిగె బసవ పున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. రామచందర్, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, వరంగల్ ఇన్‌చార్జ్ ఈ. చంద్రశేఖర్, బి. రాజశేఖర్, జి. రఘు తదితరులు హాజరయ్యారు. జర్నలిస్టు సమాజం కోసం కృషి చేసే అవకాశం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్ గౌడ్, మచ్చిక వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రెండు సంవత్సరాల తన పదవీకాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు వెన్నంటి ఉంటానని జన్ను శ్రీనివాస్ హామీ ఇచ్చారు.



# పట్టణ టూ వీలర్స్ నూతన  కార్యవర్గ సభ్యులను సన్మానించిన బీసీ సమాజ్

జడ్చర్ల సెప్టెంబర్ 24, (నిజం చెపుతాం)పాలమూరు పట్టణ టూవీలర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు మురళి సాగర్, ఉపాధ్యక్షుడు కృష్ణ, రెండవ పట్టణ టూవీలర్స్ అసోసియేషన్ కోశాధికారి జగన్ ను బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్  ఎంవీఎస్ డిగ్రీ కాలేజ్ కళాశాల మైదానంలో వాకింగ్ మిత్ర బృందంతో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ తోటి  సభ్యుల పట్ల చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా అందరు ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు సుధాకర్ గౌడ్, రఘు, బాలరాజు, విశ్వనాథ్, ఓం ప్రకాష్,



వెంకటయ్య, చిన్నరఘు, చిన్నారెడ్డి, గోపాల్, శేఖర్,బీరయ్య,నాగరాజు శెట్టి,భాస్కర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# పెబ్బేరు మున్సిపాలిటీలో ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.  పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ షాపు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపుకు ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను రిజిస్టరు ద్వారా పరిశీలించారు.  డి. ఎ.పి, పొటాషియం, ఇతర ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ లో ఎరువుల అవసరాల పై వివరాలు తెలుసుకున్నారు.పెబ్బేరు తహసిల్దార్ మురళి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# మండలంలో బి ఆర్.పి.ఎల్ క్రికెట్ లీగ్ ఘనంగా ప్రారంభం

జడ్చర్ల సెప్టెంబర్ 24, (నిజం చెపుతాం)  ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి చేతుల మీదుగా లీగ్ ఆరంభందసరా శుభసందర్భంగా క్రీడాస్ఫూర్తిని పెంపొందించే బిఆర్పిఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవంయువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించిన శశికళ రెడ్డిదసరా పండుగ శుభసందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలోని పెద్దాయపల్లి గ్రౌండ్ వద్ద ప్రారంభమైన  బి ఆర్ పి ఎల్ క్రికెట్ లీగ్-2025 కు ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే  మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి  హాజరయ్యారు.ఈ సందర్భంగా శశికళ రెడ్డి మాట్లాడుతూ %-% యువత క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను వెలికితీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆకాంక్షించారు. క్రికెట్ లీగ్ వంటి కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల నుండి కొత్త



క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి రాణించే అవకాశాలు కలుగుతాయని తెలిపారు.ఈ లీగ్ నిర్వహణలో పాలుపంచుకున్న నిర్వాహకులకు ఆమె అభినందనలు తెలియజేసి, పాల్గొన్న జట్లకు విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ మత్స్య రవాణా,ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)బుధవారం పెబ్బేరు మండలం పై షాకాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163, 162, 143 లో గల పది ఎకరాల ప్రభుత్వ  ఖాళీ స్థలాన్ని తహసిల్దార్ మురళి చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.  అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కొరకు పెబ్బేరు మండలం తోమాల పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.  మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# శతాబ్ది ఉత్సవాల గురించి మాజీ మంత్రిని కలిసిన పూర్వ విద్యార్థులు

జడ్చర్ల సెప్టెంబర్ 24, (నిజం చెపుతాం)ఉత్సవ కమిటీ తరఫున మాజి మంత్రివర్యులు డా. సి. లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శతాబ్ది ఉత్సవాలకు సంపూర్ణ సహకారం అందించమని కోరడమైనది.ఈ సందర్భంగా ఆయన హామీ ఇస్తూ రాజకీయాలకు అతీతంగా తెలంగాణలోనే విశిష్ట గుర్తింపుగాఉత్సవాలను నిర్వహించడానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తానని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమణాచారి కృష్ణ కౌన్సిలర్ మా శంకర్



గౌడ్ ఆనంద్ టైటాస్ జయప్రకాష్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ జీఎస్టీ పై అవగాహన కలిగి ఉండాలి..

**- డి.గోపాల్ నారాయణ కన్జ్యూమర్ కమిషన్ మీడియేటర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)షాద్ నగర్ లో మెడికల్ స్టోర్ లో తగ్గిన జిఎస్టిని పర్యవేక్షణ చేస్తున్న కన్జమార్ కమిషన్ మీడియేటర్ సభ్యులు డి. గోపాల్ నారాయణ 399/- ధర ఉన్నటువంటి బేబీ డైపర్స్ ను 0%జీఎస్టీ తగ్గించాక వచ్చే రేటును సేల్ చేస్తున్నట్లు మెడికల్ షాప్ యజమాని గోపాల్ కి తెలియజేయడం జరిగింది. ఓల్డ్ స్టాక్ విషయంలో యజమాని భరించాలని జిఎస్టి తీసివేయకుంటే ఆన్లైన్ నెంబర్ 1915 కు చేయడం జరుగుతుందని సెంట్రల్ గవర్నమెంట్ కు ఇన్ఫర్మేషన్ వెళ్లి మీరు షాపుకు నష్టపరి చెల్లించవలసి వస్తుందని డి.గోపాల్ నారాయణ తెలియజేయడం జరిగింది. జిఎస్టిపై కన్స్యూమర్సభ్యులందరూ  ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ పై ప్రశ్నించే తత్వం నేర్పుతూ తన బాధ్యతగా క్యాట్కో టీం స్టేట్లో  లో అనేక కన్స్యూమర్ సంఘాల ఆక్టివిస్ట్ లు పనిచేస్తున్నాయి.



కన్జమర్లందరూ కు జీఎస్టీ తగ్గింపు లో అవగాహన కలిగిస్తూ గోపాల్ వ్యాపారస్తులు కూడాతక్కువ లాభాలు ఆశిస్తే ఎక్కువ సేల్ అవుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి జిఎస్టి నీ లెస్ చేసి వినియోదారునికి లాభాలను ఇవ్వాలని గోపాల్ నారాయణ  విజ్ఞప్తి చేయడం జరిగింది.

# స్వచ్ఛత ప్రమాణాల పట్ల,అవగాహన పెంపొందించుకోవాలి.. డిప్యూటీ కమిషనర్

రామగుండం సెప్టెంబర్ 24, (నిజం న్యూస్) స్వచ్ఛతా ప్రమాణాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు.గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో..బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్వహించారు.ఈ సంధర్భంగా..ఆయన మాట్లాడుతూ,వ్యక్తిగత శుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని అన్నారు.చెత్తను రీ సైకిలింగ్ చేయడానికి అనుకూలంగా తడిచెత్త,పొడి చెత్త  గా వేరు చేసే పద్ధతులను  విద్యార్థులకు వివరించి వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,సానిటరీ జవాన్ అశోక్, ఎకో




వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణాకర్,మహేందర్, కళాశాల అధ్యాపకులు,మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.కాగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా"ఏక్ దిన్-ఏక్ ఘంట-ఏక్ సాత్ " నినాదంతో గురువారం ఉదయం గోదావరి పుష్కర ఘాట్ వద్ద శ్రమదానం నిర్వహించనున్నారు.

# వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం) హెచ్ఎంటి నగర్ చెరువు కట్టపై హెచ్ఎంటి నగర్ నుండి హైకోర్టు కాలనీ వరకు ఉన్న వాకింగ్ ట్రాక్ మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి స్థానిక వాకర్లకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో రూ.17 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ రోడ్డును పునరుద్ధరించే పనులు చేపట్టబడినవి ఈ కార్యక్రమంలో భాగంగా గుంతలను పూడ్చి, మట్టిని వేసి రోడ్డును చదును చేసి వాకింగ్



చేసుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయుచున్నారు ఈ పనులను బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్  శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది.  ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి రెడ్డి నర్సింగ్ రావు కిరణ్ మక్బూల్ రామరాజు సాయి జన్ శేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ విటల్ యాదవ్ భూపాల్ రెడ్డి దాసరి కర్ణ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ నూతన సీఐ కే.శ్రీధర్ రావు

వేలేరు సెప్టెంబర్ 24(నిజం న్యూస్)హన్మకొండ జిల్లా బుధవారం రోజున ధర్మసాగర్ మండలానికి నూతన సీఐ గా కె. శ్రీధర్ రావు అధికార పదవి బాధ్యతలు చేపట్టారు.వేలేరు మండలం ఎస్ఐ అజ్మీర సురేష్, ధర్మసాగర్ మండలం సీఐ కె.శ్రీధర్ రావు ను మర్యాద పూర్వకంగా కలసి పూల బోకెను అందించారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బూత్ ఇంచార్జ్ గా పిల్లి నాగరాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 24( నిజం చెపుతాం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బి ఆర్ ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది  ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి శ్రీనగర్ కాలనీ  ఇన్చార్జ్  గా ఇచ్చిన నేపథ్యంలో బూత్ కమిటీల ఇన్చార్జిలను మంగళవారం ఎన్ని కోవడం జరిగినది టిఆర్ఎస్ నాగరాజును  బూత్ ఇంచార్జిగా ఈ సందర్భంగా పెల్లి నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి అత్యధిక మెజారిటీతో బీఆరెస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్  ని  గెలిపిస్తామని తెలియజేయడం జరిగింది



# భవాని నగర్ కాలనీ లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న ఆర్ సి సి  బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన  ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి  స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఎమ్మెల్యే  మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఏ ఈ శ్రవంతి, స్థానిక నాయకులు కటర్ల భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి,  సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, బాబు, అజీమ్, శ్రీమన్నారాయణ, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



# శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్  సెప్టెంబర్ 23 ( నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్, మాజీ  రవాణా శాఖ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ని వారి ఇంటి దగ్గర మంగళవారం కలిసి  ఘనంగా సత్కరించి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి టిపిసిసి యూత్ మాజీ జనరల్ సెక్రటరీ గడ్డం రవికుమార్ రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ జనరల్ సెక్రటరీ సర్వీ మురళి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజ్ బిక్షపతి చారి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



# అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 24 ( నిజంచెపుతాం)ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి, మూడవరోజు బుధవారం సందర్భంగా అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ%శీ% కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు హెచ్ఎండిఎ లే అవుట్ నందు గల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిడ్డల ఆర్తనాదం - రోడ్డు సౌకర్యం కోసం గిరిజనుల కష్టాలు

**- బిజెపి నాయకులు లింగంపల్లి రమేష్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని సుందరయ్య నగర్ ఆదివాసి గ్రామానికి చెందిన గర్భిణీ జ్యోతి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు డోలి కట్టి జానంపేట ఆస్పత్రికి తరలించడం జరిగింది. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య ఒక్క గ్రామానికే పరిమితం కాకుండా పినపాక నియోజకవర్గంలో అనేక ఆదివాసి కుగ్రామాలు ఇలాంటి కష్టాలు పడుతున్నాయి.ప్రతి ఎన్నికల్లో అభివృద్ధి హామీలు ఇస్తూ గెలిచిన ఎమ్మెల్యేలు, తర్వాత మాత్రం గిరిజన గ్రామాలను పూర్తిగా విస్మరిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం నుండి ఐటిడిఏ నిధులు వచ్చినా, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి నిధులు వచ్చినా వాటిని సద్వినియోగం చేయడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. వానాకాలంలో మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు విస్తరిస్తున్నా, తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నా పరిష్కారం కనిపించడం లేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారుఈ నేపథ్యంలో ఆదివాసి గ్రామాల అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తక్షణమే ప్రత్యేక దృష్టి పెట్టాలని లింగంపల్లి రమేష్ డిమాండ్ చేశారు. “మనమే గెలిపించుకున్నాం%ెా% ఇప్పుడు మమ్మల్ని కనీసం గుర్తించడంలేదు” అంటూ గిరిజన గ్రామవాసులు వాపోతున్నారు.

# దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

**- మానవత్వం చాటిన రంజిత్ నాయక్**



భద్రాచలం, సెప్టెంబర్ 24(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న 13 ఏళ్ల దివ్యాంగురాలు చిట్టి జీవనోపాధి సమస్యలతో సతమతమవుతోంది. తల్లి అనారోగ్యంతో మంచానికే పరిమితమవ్వగా, అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి జీవనం సాగిస్తోంది. పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని చిట్టి అమ్మమ అలిమాచేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ కు తెలపగా మానవతా దృక్పథంతో స్పందించారు.బుధవారం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యంను మదర్ థెరిస్సా వ్యయస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్ చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసమాజంలో ప్రతి ఒక్కరూ భూక్యా రంజిత్ నాయక్ లాంటి సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకోని వారికి తోచిన సహాయం చేయాలని కోరారుఈకార్యక్రమంలోభూక్యా రంజిత్ నాయక్, కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నిర్మాణ పనులపై సహాయక కలెక్టర్ సౌరభ్ శర్మ సమీక్ష

**- నాణ్యతకు ప్రాధాన్యం**

**- అంచనాలకు, రూపకల్పనకు అనుగుణంగా పనులు చేయాలని సూచనలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో విద్యా సదుపాయాలను మెరుగుపరిచే దిశగా జరుగుతున్న సివిల్ పనులను సహాయక కలెక్టర్ (ప్రశిక్షణలో) సౌరభ్ శర్మ స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్శనలో ఆయన పలు పాఠశాలల్లో నిర్మాణాలు, మరమ్మత్తులు, సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలను సమీక్షించారు. ముఖ్యంగా కొత్త భవనాల నిర్మాణం, దివ్యాంగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, భవిత కేంద్రాల మరమ్మత్తులు, కేజీబీవీ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తులు, పిఎమ్‌శ్రీ పాఠశాలల్లో ఆధునిక ప్రయోగశాలల నిర్మాణ పనులను పరిశీలించారు.సహాయక కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ, “విద్యా సంస్థల్లో జరుగుతున్న పనులు నాణ్యతకు ప్రాధాన్యం కలిగి ఉండాలి. అంచనాలకు అనుగుణంగా, రూపకల్పన ప్రకారం పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లు శ్రద్ధ వహించాలి. విద్యార్థులకు సౌకర్యాలు అందేలా పనులు ఉండాలి” అని స్పష్టం చేశారు.విద్యా రంగం అభివృద్ధే లక్ష్యంప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి పలు పథకాలు అమలు చేస్తోందని, వాటి అమలు సరైన రీతిలో జరుగుతున్నదీ కాదీ తాము పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థుల హాజరు పెరుగుతుందని, చదువు వాతావరణం ఉత్తేజభరితంగా మారుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్య సమన్వయకర్త వై.కె. సైదులు, జిల్లా విద్యాధికారి నాగేశ్వర చారి, సహాయ ఇంజనీరు సత్య శ్రీనివాస్, మండల విద్యాధికారులు వీరాస్వామి, నాగయ్య, ఐ.ఇ.ఆర్.పి.లు జాన్సీ, నాగశ్రీ, అంబికా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో భారీ కార్డన్ సెర్చ్ -వాహనాలు, మద్యం, గుట్కా స్వాధీనం

**- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**- సిఐ నాగబాబు ఎస్ఐ రంజిత్ మరియు పోలీస్ సిబ్బంది**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ మణుగూరు, సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో పోలీసులు భారీ ఎత్తున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పట్టణంలోని చేపల మార్కెట్ ఏరియాలో బుధవారం ఉదయం అకస్మాత్తుగా ఈ తనిఖీలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ సెర్చ్‌లో సీఐ నాగబాబు, ఎస్ఐ రంజిత్, పోలీసులు బృందంగా పాల్గొన్నారు. తనిఖీల్లో అనుమానాస్పద వాహనాలను ఒక్కొక్కటిగా పరిశీలించి, పత్రాలు లేని 43 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా బెల్ట్ షాపుల నుండి మద్యం బాటిళ్లు, కిరాణా షాపుల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ“ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా ప్రధాన ధ్యేయం. గంజాయి మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతాం. అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ప్రజలు పోలీసులకు సహకరించాలని” అన్నారు.మణుగూరులో ఇటీవలి కాలంలో పోలీసుల దృష్టికి వచ్చిన కొన్ని చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే కాకుండా, భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్ కారణంగా పట్టణంలో కొంతసేపు కదలికలు తగ్గినా, ప్రజలు మాత్రం పోలీసుల చర్యలను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్నేహ గార్డెన్ లో రౌండ్ టేబుల్ సమావేశం





**-అఖిలపక్ష పార్టీల ప్రజాసంఘాల సామాజిక కార్యకర్తల నిర్ణయం**

**-మణుగూరు మనుగడకై ప్రజలు ఆందోళనలకు సిద్ధం కావాలి**

**- ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని స్నేహ గార్డెన్స్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల, సామాజిక కార్యకర్తల నిర్ణయంమరో ఐదు లేదా

ఆరు సంవత్సరాలకు మించి మణుగూరు లో సింగరేణి బొగ్గు గనులు ఉండవని ఉన్న గనులు కూడా త్వరలోనే మూతపడతాయని మణుగూరు ఏరియా మనుగడ ప్రశ్నార్థకంగా మారనున్నదని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్) తాజా ప్రకటన మణుగూరు ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవటం నేపథ్యంలో మణుగూరులో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానిక స్నేహ గార్డెన్స్ లో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు, ఎం ఆర్ పి ఎస్, సామాజిక కార్యకర్తలు సమావేశానికి హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. సమావేశానికి ముందు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ 1974లో ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా పీకే 1 భూగర్భ గని ప్రారంభం అనంతరం పీకే - 2,పీకే- 3, ఓసి 1, ఓసి- 2,ఓసి-3,సెంటినరీ ఓసి, ఓ సి-4,కొండాపురం భూగర్భగని మణుగూరు ఓసి సింగరేణి సంస్థతోపాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, అశ్వాపురం భారజల కర్మాకారం, బి టి పి ఎస్ లాంటి పరిశ్రమల స్థాపన పట్టణ అభివృద్ధిలో సింగరేణి భాగస్వామ్యం నిరుద్యోగ యువతకు ఉపాధి అభివృద్ధి పరంపర తో పాటు మణుగూరు పురోగమనాన్ని ప్రస్తుత తిరోగమనాన్ని మసక బారనున్న మణుగూరు పూర్వ వైభవం పై మణుగూరు మనుగడ ప్రశ్నార్థకం కానున నేపథ్యంలో అనేకమంది ఉపాధి కోల్పోనున్నారని ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా చేస్తున్న ప్రయత్నాలను మంత్రులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు అందజేసిన వినతి పత్రాలపై తమ కృషిని ఆయన సభకు వివరించారు. మణుగూరు పరిస్థితి పై సిపిఐ పార్టీ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ సింగరేణి కొరకు మణుగూరు ప్రాంతంలో నిర్వాసితుల, రైతుల ప్రజల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బొగ్గు గనుల కోసం త్యాగం చేసిన నిర్వాసితులు, రైతులు వర్తక వాణిజ్య వ్యాపారులు చేతివృత్తుల వారు ప్రజలు కొత్త గనులు ప్రారంభం కాకపోవటం తో పాటు ప్రస్తుత ప్రచారంపై తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని దీంతో మణుగూరులో భూముల,గృహాల ధరలు పడిపోయాయని ఎక్కడ చూసినా షాపులకు గృహాలకు టూ లెట్ బోర్డులు దర్శనమిస్తున్నాయని కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని రంగాలపై ఈ ప్రభావం పడుతోందని ప్రస్తుత పరిస్థితిపై సిపిఐ పార్టీగా తమ అభిప్రాయాలను సమావేశం ఆయన వెలిబుచ్చారు. అందరి అభిప్రాయాలు అనంతరం సింగరేణి సిఎండి ఎన్ బలరాం ప్రకటనపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, ప్రజలకు భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే మణుగూరు మునుగడ కోసం ప్రత్యేకించి కొత్త గనులు సింగరేణికి కేటాయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని దీనికై కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు,ప్రజాసంఘాలు సామాజికవేత్తలతో పాత్రికేయుల సహకారంతో మణుగూరు మనుగడ కొరకు ఐక్య ఆందోళనలు నిర్వహించాలని ప్రజలను కూడా కదిలించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎడారి రమేష్, ఎండి సర్వర్, మంగి వీరయ్య, జీవి రంజిత్, యువజన సంఘం నాయకులు పాయం శ్రీనివాస్, కే ప్రసాద్, సీతారాములు, సామాజిక కార్యకర్త పులిపాటి పాపారావు, బీసీ సంఘం మండల కోశాధికారి పొదిలి వీరబాబు, టి యు సి ఐ ఏరియా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పి వై ఎల్ ఏరియా నాయకులు సాధన పల్లి రవి, ఓబి వర్కర్స్ యూనియన్ పెనుగొండ నాగార్జున, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి యస్) మండలనాయకులు కొమ్ము హుస్సేన్, ఉసికెల కొండయ్య, డి నరసయ్య, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు పెదగొని ఆదిలక్ష్మి, మణుగూరు మండల నాయకురాలు రాపర్తి లక్ష్మి, స్థానిక రెస్టారెంట్స్ అసోసియేషన్ నాయకులు మౌనిక వెంకటరెడ్డి, తెలంగాణ మోటార్ మెకానికల్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షుడు కుంకుళ్ళ బోసు ,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ కుమార్, నాయకులు జంపాల యాకయ్య తదితరులుపాల్గొన్నారు.

# జి.ఎస్.టి,తగ్గింపు ప్రజలకు దసరా కానుక

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**




భద్రాచలం సెప్టెంబర్ 24(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా,నివాసంలో బుధవారం ఉదయం ప్రెస్ మీట్ నిర్వహించబడింది.ఈకార్యక్రమానికిబీజేపీ జిల్లాఅధ్యక్షులు,బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను భారాన్ని తగ్గించడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 80 శాతం వస్తువులపై పన్నులు తగ్గించడం ఇదే మొదటిసారి జరుగుతుందని, ఈ నిర్ణయాన్ని చారిత్రకంగా అభివర్ణించారు.ప్రధాని మోడీ,కేంద్ర ప్రభుత్వం ఐదు పన్ను స్లాబులను రద్దు చేసి మూడు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టారని వివరించారు.నిత్యావసర వస్తువులకు 5%, సాధారణ వస్తువులకు 18%, విలాసవంతమైన మరియు హానికరమైన వస్తువులకు 40% పన్ను విధించబడుతున్నదని చెప్పారు.99% నిత్యావసర వస్తువులను 5% స్లాబ్‌లోకి మార్చడం ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, అలాగే “మేడ్ ఇన్ ఇండియా” ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ‘ఆత్మనిర్భర్ భారత్’ వైపు తీసుకుంటున్న దిశలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సమక్షంలో డాక్టర్ టీ. పాపయ్య బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు మలిశెట్టి రామ్మోహన్ రావు, ఓబీసీ మోర్చ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, రామాచారి, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు,అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు కృష్ణ శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త రికార్డుకు చేరుకున్న బంగారం ధర

బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. అమెరికా హెచ్-1బీ వీసా రుసుము పెంపుదల ప్రభావం కూడా దీనిపై కనిపిస్తోంది. రూపాయి విలువ మరింత దిగజారడంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర రూ. 2,700 పెరిగి రూ. 1,18,900కు చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి గత మార్కెట్ సెషన్‌లో పది గ్రాములకు రూ. 1,16,200 వద్ద ముగిసింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ నమూనా గృహ ప్రారంభం






**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బూర్గంపాడు సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా నిర్మించిన నమూనా గృహాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, దశల వారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయగా, తన విజ్ఞప్తిపై మరో 1,000 ఇళ్లు అదనంగా మంజూరు చేయించామని చెప్పారు. ఇందిరమ్మ నమూనా గృహాన్ని పరిశీలించిన తర్వాత, లబ్ధిదారులు నిర్దేశిత కొలతలు, మార్గదర్శకాలు అనుసరించి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని పాయం వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయనతో పాటు మండల రెవిన్యూ అధికారి ప్రసాద్, ఎంపీడీవో జమల రెడ్డి అకౌంట్స్ అధికారి శంకర్ , ఇంజనీరింగ్ సహాయకారుడు సందీప్ పాఠశాల అభివృద్ధి అధికారిని బాలయ్య సహాయ పరిపాలకురాలు లక్ష్మి గృహ నిర్మాణ విభాగం ఇంజనీరింగ్ సత్యా ప్రాథమిక విద్యా అధికారి సింహరాజు, మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

**- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుళ్లూరు లక్ష్మీ నరసయ్యలి**



బోనకల్:సెప్టెంబర్ 24 నిజం చెపుతాం గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుళ్లూరి లక్ష్మీ నరసయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో సీయోను ప్రార్ధన మందిర ఆవరణంలో గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ తనికెళ్లవారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో150 మంది ప్రజలకు,విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాపినేని చలపతిరావు,కన్నేటి సురేష్, ముత్తారపు కృష్ణ,గుడిపుడి రాజేష్,పాస్టర్లు సోంపోగు యేసురత్నం,ముత్తారపు మార్క్,మోదుగు వినోద్ కుమార్,హాస్పటల్ సూపర్వైజర్ అరుణ్ సందీప్, హాస్పిటల్స్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఐఏఎస్ అధికారులు పయనించే రహదారి...

**- ఐటిడిఏ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి**
**- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**
**- సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన ఐ టి డి ఏ ముందు ధర్నా**

భద్రాచలం డిసెంబర్ 24(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఐఏఎస్ అధికారులైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రతిరోజు పైనుంచి రహదారి అత్యంత అధ్వానంగా తయారైన పట్టించుకునే నాధుడు లేదని గుంటలమయమైన ఐటిడిఏ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహం నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అనునిత్యం పయనించే రోడ్డు ఐటిడిఏ రోడ్డు అని అంతేకాకుండా భద్రాచలం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తో సహా ఏ ఇతర ఉన్నత అధికారులైన పయనించే ఈ రహదారి గత ఆరు నెలలుగా గుంతల మయమై అద్వానంగా తయారైన పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. గత రెండు నెలలుగా సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ రోడ్డు సందర్శించగా ఇక్కడి వ్యాపారస్తులు ప్రజలు ఐటిడిఏ రోడ్డు స్థితిపై తమ ఆవేదనను సిపిఐ ఎం నాయకత్వం వద్ద వెల్లబోసుకున్నారని అన్నారు. 43 గిరిజన మండలాలకు జవాబు దారిదితనంగా ఉన్న ఐటిడిఏ కెళ్లే ప్రధాన రహదారి ఇంత అద్వానంగా తయారైతే మారుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఓనే ఉన్న నేపథ్యంలో వెంటనే పంచాయతీ నిధులతోనైనా ఐటీడీఏ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం. ఐటీడీఏ ఏఓ. ఐటిడిఏ రహదారిని మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం చేపట్టిన ధర్నా వద్దకు వచ్చిన ఐటిడిఏ ఏవో వినతి పత్రాన్ని స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి గుంతల మయం అయిన మాట వాస్తవమేనని సిపిఐ ఇచ్చిన వినతి పత్రంపై ఉన్నతాధికారులకు నివేదించి వీలైన త్వరగా మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులునాదెండ్ల లీలావతి పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ జీవనజ్యోతి ఎస్ అజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఆది పోసి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పిల్ల ఎంకన్న ఎం సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మూడవ రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

జన్నారం,సెప్టెంబర్ 24,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో మూడవ రోజు అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మలగన్నయమ్మ. అన్నపూర్ణాదేవి అవతారమెత్తిన అమ్మవారికి ప్రత్యేకే పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో. రెండో రోజు వేద మాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ. ముగ్గురమ్మల మూలపుటమ్మ. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. సృష్టి,స్థితి,లయకు కారణభూతమైన దుర్గమ్మ. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం,సమయస్ఫూర్తి,కుశలత,వాక్శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు చెబుతారు. అన్నపూర్ణదేవిని పూజిస్తే ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జునుగురు వెంకటేష్,జునుగురు చంద్రశేఖర్,బోర్లకుంట వెంకటేష్,తోట యోగేందర్,తేజావాత్ నరేందర్,కామెర లచ్చన్న,జాడి శంకరయ్య,కామెర పోచయ్య,కామెర భానుప్రసాద్,దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి పొందిన ఇందిరమ్మ ఇల్లు 30 లోపల పూర్తి చేయాలి అదనపు కలెక్టర్





సెప్టెంబర్ 24, (నిర్మల్ జిల్లా నిజం చెపుతాం) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అ ది. కా ం ల న ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోయిన వ్యక్తి



లోకేశ్వరం, సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం ) బతుకు దెరువు కోసం బీహార్ నుండి వచ్చి పని చేసుకునే కూలీ రాత్రి మద్యం సేవించి తిరిగి పనిచేసే ప్రదేశానికి వెళుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోయిన ఘటన మండలం లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం వినోద్ సహాని(35) తండ్రి సాజిమాన్ సహాని నివాసము బీహార్ అనే వ్యక్తి బ్రతుకు దెరువు కోసం ఇక్కడకు వచ్చి గత కొంతకాలంగా రాజేష్ బాబు తండాలోని పి ఎన్ ఆర్ రైస్ మిల్లులో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. బుధవారం రోజున రాత్రి పది గంటల సమయంలో అతనితో పని చేసే వ్యక్తి గులాబ్ సహాని తో పుస్పూర్ లో మద్యం సేవించి ఒక్కడే రాజేష్ బాబు తండాకు వెళ్లే క్రమంలో గడెన్నవాగు కాలువలో మద్యం మత్తులో ప్రమాదవశాత్తు పడి చనిపోయినాడు. మృతుని పెదనాన్న కొడుకు అయిన రాజ్ గిర్ సహాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లోకేశ్వరం ఎస్ ఐ అశోక్ తెలపారు.

# నిర్మల్‌లో వ్యభిచార ముఠా గుట్టు రట్టు ఎస్పీ ఆదేశాలతో పోలీసుల మెరుపు దాడి




సెప్టెంబర్ 24( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం ) నిర్మల్ పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, ఈ వ్యాపారం నిర్వహిస్తున్న వారిని, విటులను అరెస్టు చేశారు. ఆకస్మిక దాడి.. అరెస్టులుగత కొద్ది రోజులుగా ఇందిరా నగర్‌లోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై దృష్టి సారించిన ఎస్పీ డా. జానకి షర్మిల, ఐపీఎస్, ఆకస్మిక దాడికి ప్రణాళిక రచించారు. పోలీసులు ఆ ఇంటిని చుట్టుముట్టి లోపల తనిఖీ చేయగా, వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు, ఒక బాధితురాలు, ఒక విటుడు పట్టుబడ్డారు. ఈ ముఠా వెనుక ఇంకా చాలా మంది ఉన్నట్టు విచారణలో వెల్లడైంది. ఒక మహిళ డబ్బు ఆశ చూపి అమాయక మహిళలను ఈ అక్రమ వ్యాపారంలోకి దింపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితురాలు ప్రతిరోజు ఫోన్ ద్వారా విటులకు సమాచారం ఇచ్చి ఈ వ్యాపారం నడుపుతోంది. ఈ వ్యాపారం ద్వారా చాలా మంది జీవితాలు దెబ్బతింటున్నట్లు తెలిసింది. ఎస్పీ హెచ్చరికఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదని స్పష్టం చేశారు. సమాజంలో యువత దారితప్పకుండా ఉండాలంటే, ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యభిచార గృహాలు కేవలం అనైతికతకు కేంద్రాలు మాత్రమే కాదని, అవి మాదక ద్రవ్యాలు, మద్యం, ఇతర నేరాలకు నిలయాలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. మహిళల గౌరవాన్ని, యువత భవిష్యత్తును కాపాడటం తమ లక్ష్యమని ఎస్పీ అన్నారు. ప్రజలు కూడా తమ చుట్టుపక్కల ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 100 నంబరుకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే సమాజం నుంచి చెడును నిర్మూలించగలమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన వారిని నాఫీస్ బేగం, బిల్కిస్ చాంద్ (నిర్మల్), మహమ్మద్ ఇర్షాద్ (గాజులపేట) గా పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి రెండు మొబైల్ ఫోన్లు, మద్యం సీసాలు, కండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పీఐటీఏ (%ా×ూా%) చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ సెప్టెంబర్ 24(నిజం చెపుతాం)నెరడిగొండ మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన రాథోడ్ ప్రకాష్ కుమారుడు ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. మారుమూల గిరిజన గ్రామం నుంచి ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బాగా చదివి డాక్టర్ గా పేదలకు సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్, సుభాష్, దేవేందర్ రెడ్డి రాథోడ్ సురేందర్, డా. సంధ్యారాణి గార్లు ఉన్నారు.




# ఘనంగా సీఎం సతీమణి గీతమ్మ జన్మదిన వేడుకలు

మాడ్గుల సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం):ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సతీమణి ఎనుముల గీతమ్మ జన్మదిన వేడుకలు ఆమె స్వగ్రామమైన మాడ్గుల మండల కేంద్రంలో రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ హాలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును స్థానిక నాయకులతో కలిసి కట్ చేసి బాణసంచా పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు పండు పంచిపెట్టారు. ఈ జన్మ దిన వేడుకలలో మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య, మాజీ ఎంపీటీసీలు కొత్త పాండు గౌడ్, దేవయ్య గౌడ్, రేవంత్ మిత్రమండలి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జింకల భాస్కర్, హుస్సేన్,కాంగ్రెస్ నాయకులు మక్తాల




కృష్ణయ్య గౌడ్, గోవింద్ రెడ్డి,మారేపల్లి శివ గౌడ్, తిరుమాల చారి తదితర కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ల్యాండ్ మాఫియా గ్యాంగ్ ఆక్రమణల నుండి నా భూమినీ కాపాడండి...

**-సయ్యద్ మీర్**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హఫీజ్‌పేట గ్రామం శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం. 78 వద్ద గోల్డ్ స్టోన్ ప్రసాద్ కీ చెందిన సైరస్ ఇన్వెస్ట్ మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముంబయి, సవేరా కన్స్ట్రక్షన్ కంపెనీ నుండి క్రాఫ్ట్ అల్లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొనుగోలు చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి. ల్యాండ్ మాఫియా గ్యాంగ్ సభ్యులు వేదాం అగర్వాల్, గోపాల కృష్ణ అక్రమంగ 20 అనుచరులతో జె సి బి తో టిప్పర్ వ్యాన్ లతో స్టేటస్కో ఉన్న భూమిలో కీ దౌర్జన్యం తో చొరబడి చదును చేసి, చెట్ల ను నరికేసే కార్యక్రమం లను చేపట్టారు అని సయ్యద్ మీర్ అనే వృద్ధుడు మంగళవారం ఈ వాట్సాప్ ద్వారా ఫిర్యాదును సైబరాబాద్ కమిషనరేట్ కు ఏ సీ పి, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల కి పిర్యాదు చేశారు. దాదాపు 3.00 ఎకరాల భూమి కి సంబంధించిన అన్ని పార్టీలు స్టేటస్ కో నిర్వహించాలని ఆదేశించినప్పటికీ, భారత సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్.నం. 1797 ఆఫ్ 2023లో ఆదేశించింది. సర్వే నంబర్ 77 నుండి 80 హఫీజ్‌పేట గ్రామానికి సంబంధించి బ్యాచ్, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్టేటస్ కో ఆర్డర్ ప్రభావంపై మెమో జారీ చేయడం ద్వారా స్టేటస్ కో ఆర్డర్‌ను ధృవీకరించింది. కొంతమంది మూడవ పార్టీలు నకిలీ పత్రాలు సృష్టించి, అక్రమ హక్కుదారుల ఆధారంగా మా ఆస్తిని ఆక్రమించడానికి దౌర్జన్యం తో కొంత మంది





బౌన్సర్ లను వెంటేసుకుని జేసిబి తో చదును చేస్తూ ప్రయత్నిస్తున్నారు. మేము చాలా కాలంగా నైతికంగా ఆస్తిని కలిగి ఉన్నాము. ఇటీవల గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఎస్ ఎల్ పి.నం. 2373–2377 ఆఫ్ 2020 , బ్యాచ్ తేదీ: 15-06-2023లో మూడవ పార్టీల వాదనలను తోసిపుచ్చింది (పారా.నం. 195) మరియు 2017 యొక్క ఎ.ఎస్.నంబర్.196 లోని అప్పీలేట్ కోర్టు కూడా సైరస్ ఇన్వెస్ట్‌మెంట్స్ ముంబై ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆరోపించిన పత్రాన్ని పక్కన పెట్టింది, ధృవీకరించమనీ ఎస్ హెచ్ వో మియాపూర్ ను ఆదేశించారు. అందువల్ల సైబరాబాద్ కమిషనరేట్ కు సయ్యద్ మీర్ తండ్రి పేరు అబ్దుల్ రెహమాన్. ఈ వాట్సాప్ ఫిర్యాదును అందించామని విలేఖరుల సమావేశంలో తెలిపారు. సయ్యద్ మీర్ మాట్లడుతూ ప్రతివాదుల నుండి మా భూమి నీ, మా ప్రాణాలని కూడా రక్షించాలి అని మియాపూర్ సీఐ కీ సమాచారం అందించి వారిని కలవడం కూడా జరిగింది అని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**- ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలి**
**- అన్ని జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలిలి**
**- మునగాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించినుపలు జర్నలిస్టు సంఘాల నాయకులు**
**- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం**
**- టీఎస్ జెప రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**





ఆగస్ట్ 24 నిజం చెపుతాం సూర్యాపేట రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు యూనియన్లకు అతీతంగా మండల కేంద్రంలో జాతీయ రహదారి పైన నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు.అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం చెప్పండి సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరింది అనుకోవడం ప్రభుత్వ బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు.ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఇంతే కాకుండా ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలు పరిష్కరించే వరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో..లింగంపల్లి నాగబాబు (ప్రజా దర్బార్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు (నవతెలంగాణ) అలుగుబెల్లి వెంకటరెడ్డి,ఎస్. ఉపేందర్ (ఆంధ్రజ్యోతి) గోపి (మెట్రో) గుంటి శ్రీనివాస్ (ప్రజాపక్షం) దుస్స చంద్రశేఖర్ (నిజం చెబుతాం) బంగారు శ్రీను (సూర్య) ఇంకా పలు దినపత్రికలో కొనసాగుతున్న జర్నలిస్టులు పాతకోట్ల నాగరాజు,శ్రీనివాస్ గౌడ్, నాగులు మీరా,ఖాదర్, సోమయ్య,సందీప్, సతీష్, ,యాతాకుల మధుసూదన్, రవి చందు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఇంకా అందని రేషన్ కార్డులు


శేర్లింగంపల్లి సెప్టెంబర్ 24 బుధవారం( నిజం చెపుతాం న్యూస్) శేర్లింగంపల్లి మండల్ ఆఫీస్ లో ఈరోజు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ హైదరాబాద్ ఛైర్మెన్ మొహమ్మద్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో మండల కార్యాలయ సిబ్బంది మహేష్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మార్వో గారు పని నిమిత్తం కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లారని తెలిసి కార్యాలయ సిబ్బంది మహేష్ కు వినతి పత్రం ఇచ్చారు బషీరుద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలు గత 7 8 నెలల కింద నూతన రేషన్ కార్డుల కోసం మీ సేవలో అప్లై చేసుకున్నారు ఇంతవరకు వారికి రేషన్ కార్డులు మంజూరు కాలేదు కొందరికి మంజూరైన రేషన్ షాపు వాళ్లు కేవైసీ చేయాలి అనేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఎన్నో ఆశలతో పేద ప్రజలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు ఇప్పటికీ వాళ్లకు అందకపోవడంతో తీవ్రంగా బాధపడుతున్నారు కావున మండల ఉన్నతాధికారులు



తక్షణం దీనిపై స్పందించి అర్హులైన పేదలకు తొందరగా రేషన్ కార్డులు మంజూరు చేయవలసిందిగా వినతి పత్రము ఇచ్చామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ జలీల్ మహమ్మద్ సాబీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రప్రభుత్వ సంస్కరణల వల్ల చిన్న పరిశ్రమలకు, వినియోగదారులకు ఎంతో మేలు.

సోమాజిగూడ, సెప్టెంబర్ 24(నిజం చెప్తాం): కేంద్రప్రభుత్వ సంస్కరణల వల్ల చిన్న పరిశ్రమలకు, వినియోగదారులకు ఎంతో మేలు చేశారన్నారు. లఘు ఉద్యోగ్ భారతి తెలంగాణ అధ్యక్షులు వసంతం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె.నరేంద్రనాథ్ దత్ పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సగటు సామాన్య పౌరుడిపై పన్ను భారాన్ని తగ్గించి వారి జీవనాన్ని సులభతరం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రప్రభుత్వం 376 వస్తు సేవలపై భారీగా పన్ను తగ్గిస్తూ సంస్కరణలు తీసుకురావడం చరిత్రాత్మకమైన నిర్ణయమని, రోజువారీగా వాడే నెయ్యి, వెన్న , పనీర్, ఔషధాలు, లైఫ్ సేవింగ్, డ్రగ్స్ ,టీవీలు ఎసిలు వాషింగ్ మెషిన్లు క్యాన్సర్ వంటి 33 రకాల ఔషదాలు ఇంటి నిర్మాణ సామగ్రి, సిమెంట్, ఆటోమొబైల్స్ వంటి వస్తువల పై గణనీయంగా పన్ను తగ్గించారన్నారు. వ్యవసాయ పరికరాలపై 12 శాతం నుంచి



5శాతం వరకు పన్ను పడిపోయిందన్నారు. చదువు మెటీరియల్, నోటుబుక్ ల పై జిఎస్టి లేకుండా చేశారన్నారు. అనేక వస్తువలపై ధరల తగ్గటంతో వినియోగం, మార్కెట్లో వస్తు సేవల డిమాండ్ వస్తుందన్నారు. తద్వారా పారిశ్రామిక ఉత్పత్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.

# అన్నదానానికి మించిన దానం మరొకటి లేదు

**- దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి-**
**- బండారు కవిత అమరేందర్ రెడ్డి.**

కోదాడ, సెప్టెంబర్ 24 ( నిజం చెపుతాం) నయా నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం చేసిన సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవితా,అమరేందర్ రెడ్డి. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవితా అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కవితా,అమరేందర్ రెడ్డి దంపతులు దాతలుగా సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి దంపతులు స్వయంగా వడ్డించి ప్రారంభించారు. అన్నదానాలు పుణ్యకార్యమని , ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. సర్వేజనా ఫౌండేషన్ ద్వారా ఆధ్యాత్మిక సామాజిక విద్యాసంబంధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు దుర్గామాతకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు పూజా కార్యక్రమాల్లో రామినేని శ్రీనివాసరావు దంపతులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, నయా నగర్ శ్రీ దేవి



శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పోషక విలువలు కల్గిన ఆహారం తీస్కోంటే బిడ్డకు సరిపడా పాలు.

**- అంగన్వాడీ సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 24/నిజం చెపుతాం న్యూస్:పులగం బంద తండాలో పోషణ మాసంలో భాగంగా బుధవారం ముర్రుపాల ప్రాముఖ్యత 1000రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించడం జరిగింది. తల్లి బిడ్డ పుట్టిన వెంటనే మొట్టమొదటగా వచ్చే పసుపు పచ్చని చిక్కటిపాలని తప్పనిసరిగా బిడ్డకు ఇప్పించడం వల్ల అది మొదటి టీకాగా బిడ్డని అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి. తల్లి





పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకున్నట్టయితే బిడ్డకి సరిపడా పాలు వస్తాయని సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఆరు నెలలు నిండినటువంటి తన్విశ్రీకి అన్నప్రాసన కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ శ్రీ, గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు ,అంగన్వాడి టీచర్ సైదమ్మ, ఆయా కమిలి పాల్గొన్నారు.

# పురపాల సంఘం కార్యాలయంలోమెప్మాఆర్పీల సమావేశం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్ పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ రోజున మెప్మా సిబ్బంది మరియు ఆర్ పి లు అందరికీ ఇంచార్జ్ డీఎంసీ వసంత్ కుమార్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్ ( వీధి వ్యాపారస్తులకు) పీఎం స్వానీధి కింద లోన్లు మంజూరు చేయుటకు గాను సమావేశం నిర్వహించుట జరిగినది ఇట్టి సమావేశములో స్ట్రీట్ వెండర్స్ కు గతంలో మొదటి విడత కింద 10000 రూపాయలు మంజూరు చేయబడినది ఇప్పుడు 15000 రూపాయలకు పెంచబడినది, రెండవ విడతకు గతంలో 20000 రూపాయలు ఉన్నది ఇప్పుడు 25000 రూపాయలకు పెంచబడినది మరియు గతంలో స్ట్రీట్ వెండింగ్ ఐడి కార్డు పొందని చిరు వ్యాపారస్తులు నూతనముగా



ఐడికార్డులు పొందుటకు అవకాశం కలదు కావున పట్టణ ప్రజలు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయనైనది

# గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం సెప్టెంబర్ 24. నిజం చెపుతాం గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ ప్రమీల అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి అంగన్వాడీ కేంద్రం లో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ బి ఎస్ కె డాక్టర్లు గౌతమ్ స్పందన పల్లె దవాఖానా డాక్టర్ సరస్వతి ఏ ఎన్ ఎం కళ్యాణి అంగన్వాడీ టీచర్స్ వై.వసంత ఎం.కవిత పి.రజిత జె.కవిత తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్ స్వచ్ఛంద ఈ సేవా కార్యక్రమంభాగంగామన హుజూర్నగర్ నందు గల ఎస్బిఐబ్యాంకు బజార్ లో మెయిన్ రోడ్ నుండి ఆబ్కారీ పోలీస్ స్టేషన్ వరకులి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను ,పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసి అట్టి గార్బేజ్ ని డంపింగ్ యార్డ్ కు తరలించుట జరిగినది, ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ఎం. అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్ జూనియర్ అసిస్టెంట్లు పద్మ శివ కుమారి సానిటరీ జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం. ఎస్ ఐ

నాగారం సెప్టెంబర్ 24. నిజం చెపుతాం అన్నదానం మహాదానమని ఎస్సై ఐలయ్య అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన ఎనిమిదవ వార్షికోత్సవంను పురస్కరించుకొని దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నాతి వెంకన్న జయమ్మ నాతి శ్రీనివాస్ లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకట్ రెడ్డి యలమకంటి సోమయ్య భయ్యం వెంకన్న కొలిపాక సాయి కుమార్ కమిటీ సభ్యులు శీల వీరమల్లు శీల లింగమల్లు శీల



భద్రయ్య మాద స్వామి మాద సోమరాజు మున్నా మట్టగజం అంజయ్య రవీందర్ ఆకుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# గెల్లి అప్పారావు,అరుణ సంతాప సభలో వారి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్ పాషాబార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రామ్ రెడ్డి హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గెల్లి రవి తండ్రిగారైన మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు గెల్లిఅప్పారావు ఆమె భార్య అరుణ ఇటీవల గుండెపోటుతో ఇరువురు మరణించినారు గడ్డి రెడ్డి ఫంక్షన్ హాల్ లో సంతాప సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు నివాళులర్పించి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారుఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులునెట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ,అంబటి శ్రీనివాస్



రెడ్డి,గోపాలకృష్ణ,ఎడ్ల విజయ్,సతీష్ బెల్లంకొండ వెంకటనారాయణ,వంకాయల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

# బాప్టిస్ట్ మెడికల్ మిషన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ప్రారంభించిన తాసిల్దార్ సైదులు గౌడ్.

నేరేడుచర్ల, సెప్టెంబర్ 24/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో బాప్టిస్ట్ మెడికల్ మిషన్ క్లినిక్ ఉప్పుల లేవీ పంతులు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ దిర్శించర్ల వారి ఆధ్వర్యంలో బుధవారంప్రముఖ అపోలో ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు హెప్సీబా ఆధ్వర్యంలో గుండె ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నేరేడుచర్ల మండల తాసిల్దార్ సురగి సైదులు గౌడ్ ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గుండె జబ్బుల మీద అవగాహన కల్పించి ప్రజలకి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని కొని యడారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పిటిసి రాపోలు నరసయ్య పాస్టర్స్ ఏ



అబ్రహం స్థానిక సంఘ కాపరి పల్లె శ్యామ్ డేవిడ్ చర్చ్ సెక్రటరీ పి రమేష్, ఎం రవి, కోటా నాగయ్య, కె వెంకన్న ,పి వెంకన్న, ఆర్ శేఖర్, ఎన్ శ్రీను, పి సుధాకర్, కే అనిల్, ఎం సంపత్, ఎం సిద్దు, ఎన్ సతీష్, అజయ్ ఏఎంసి డైరెక్టర్ పడిగపాటి సైదిరెడ్డి, కర్నె సైదిరెడ్డి, జి వీరస్వామి, గోపాల్ రెడ్డి, ఎం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తో సమీక్షా సమావేశం.

**-పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ శ్రీమతి ప్రశాంతి మరియు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, అవసరమున్న చోట రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది అని, విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెహ్రా ,ఏ సి పి వెంకటరమణ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం

లోకేశ్వరం, సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తేదీ 26. 9. 2025 నాడు ఉదయం 10:30 నిముషాలకు అధ్యాపకుల, పోషకుల సమావేశం నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ గౌతం తెలియజేశారు. వారు మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ సుమారు 430 కళాశాలలో ఉండే విధంగా ఏర్పాటు చేశారని దాంట్లో భాగంగానే మన లోకేశ్వరం కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యొక్క మార్కులు, పురోగతి, హాజరు శాతం, విద్యార్థి యొక్క గుణగణాలు,విద్యార్థి ఏ అంశంలో మరియు ఏ రంగంలో ఎక్కువగా రాణించగలరో అధ్యాపకులు తెలియజేస్తారన్నారు. ఆ తర్వాత తల్లిదండ్రులతో ముఖాముఖి ఉంటుందన్నారు. దీంట్లో భాగంగానే బుధవారం అధ్యాపకులు అందరూ కళాశాలకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఈ సమావేశ ఆహ్వాన పత్రికలను అందజేశారని కావున ప్రతి ఒక్క తల్లి తండ్రి బాధ్యతగా గుర్తించి కళాశాలలో నిర్వహించే పోషకుల సమావేశంలో పాల్గొని మీ మీ విద్యార్థుల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

# శ్రీ విజయ దుర్గ దేవాలయంలో శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అశ్వద్ధ నారాయణస్వామి శాంతి కళ్యాణం





నేరేడుచర్ల, సెప్టెంబర్ 24/నిజం చెపుతాం న్యూస్ శ్రీ విజయదుర్గ దేవాలయంలో శ్రీ దేవి నవరాత్రుల మూడవరోజు సందర్భంగా24/9/2025 బుధవారం రోజు శ్రీ విజయ దుర్గ ఆలయంలో శ్రీ నింబ శ్రీ మహా లక్ష్మీ అశ్వద్ధ నారాయణస్వామి వారికి శాంతి కళ్యాణం వేప చెట్టుకు రావి చెట్టుకు ఘనంగా శాంతి కళ్యాణం వేద పండితులు ఆలయ పూజారి ములుగు శ్రీనివాసచార్యులు ఘనంగా శాస్త్ర ప్రకారం కళ్యాణం నిర్వహించారు కళ్యాణ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు దంపతులు మహిళలు పూజా కార్యక్రమంలో కూర్చొని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం ఘనంగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల



శ్రీధర్, కొణతంరాంరెడ్డి, దంపతులు కొణతం కృష్ణారెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని చ్చినభక్తులకు శ్రీవిజయదుర్గదేవాలయ కమిటీలో ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు,కర్రీసూరిబాబు,అరెకృష్ణారెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కట్ట గణేష్రెడ్డి ,ఇనపాలపిచ్చిరెడ్డి,పొనుగోటిజంగారావు ,చెరుకూరికిషోర్, రాచకొండవిజయ్,నోములమల్లేశం, ఉత్తలూరి సైదులు,వెంకటేశ్వర రావు, జనార్ధన్ రెడ్డి, ఉత్తనూరి పెద్ద సత్యనారాయణ,భక్తులు మహిళలు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# రాజురాలో మెరిసిన ఆణిముత్యం

**-ఎంబీబీఎస్ సీటు సాధించిన ఏరోళ్ల శ్రీనిధి**

లోకేశ్వరం, సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం )లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామానికి చెందిన టీచర్ ఏరోళ్ల ముత్యం విజయ దంపతుల మూడవ కూతురు ఏరోళ్ల శ్రీనిధి ఎంబీబీఎస్ సీటు కామారెడ్డి మెడికల్ కాలేజీలో సాధించింది. సీటు నా కుటుంబీకుల సహకారంతోనే ఎంబీబీఎస్ సీటు



సాధించానని ఆమె వెల్లడించారు. శ్రీనిధి ఎంబిబిఎస్ సీటు సాధించడంతో వారి కుటుంబంలో అందరూ సీట్లు పంచుకున్నారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రీనిధికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, వారి స్నేహితులు, ఇతరులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. అలాగే మునుముందు అనేక విజయాలు సాధించాలని శ్రీనిధికి శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్దిలకుంట లో ఘనంగా గల్ఫ్ బతుకమ్మ వేడుకలు

**- గల్ఫ్ ఎడారి కార్మికులకు బతుకమ్మ లాంటి భరోసా ఇచ్చిన సీఎం రేవంతన్న**

**- గల్ఫ్ బాధితులను,భాగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 23 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర 'గల్ఫ్ కాంగ్రెస్ అండ్ టీపీసీసీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిలకుంట శివాలయం వద్ద గల్ఫ్ వలస కార్మిక కుటుంబ సభ్యులు బతుకమ్మ ను పేర్చి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలు వెళ్లిన తమ అన్నదమ్ములు మరియు బంధుమిత్రులు క్షేమంగా ఉండాలని,సంతోషంగా ఇంటికి తిరిగి రావాలని పాటల రూపంలో ఆ గౌరమ్మను వేడుకున్నారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ గల్ఫ్ కార్మికుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబెర్ స్వదేశ్ పరికిపండ్ల , గ్రామ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఈ



కార్యక్రమాన్ని నిర్వహించారు. గల్ఫ్ ఎడారి కార్మికులకు... బతుకమ్మ లాంటి భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, గల్ఫ్ బాధితులను, భాగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా 'గల్ఫ్ బతుకమ్మ' వేడుకలను నిర్వహిస్తున్నామని సోన్ కాంగ్రెస్ నాయకురాలు రేఖా ప్రసాద్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు వాసవి, నాయకులు శశిమాల, కొమ్ము గీత, సురేఖ, అనిత గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# వానలు వచ్చే వరదలు ఉప్పొంగే గోపాలపురానికి చిక్కుకొచ్చే లబో దీబో అంటూ అనారోగ్యనికి గురవుతున్న గ్రామస్తులు

**- అటు వైపు రాని నాయకులు అధికారులు**

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో గోపాలపురం లో ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరాయి. వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో పిల్లలతో ఆరుబయటకు వచ్చారు.వర్షపు నీరు తో గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో పిల్లలు, తాము జ్వరాల బారిన పడుతున్నామని, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇళ్లలోకి పాములు, తెల్లు, విష పురుగులు ఇల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంభందిత



అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వేస్ట్‌గా పారుతున్న పాలేరు వాగు

**- గత ప్రభుత్వంలో చేస్తానన్న శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే మాట తప్పే,**

**- మన మంత్రిగారు ఇకనన్నా మా చెరువుని దృష్టిలో పెట్టుకుంటాడా**

**- ముజాహిద్ పురం సుద్ద వాగు తండా చెరువు కష్టాలు తేరేనా,**

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24 నిజం చెబుతాం న్యూస్,, తిరుమలాయపాలెం మండలం సు ద్ద వాగు తండా గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న ముజాహిద్ పురం చెరువు నిండక , దిక్కు తోయను పరిస్థితి రైతులది, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, గతంలో చెక్ డాం కట్టిచ్చిన కా నుండి, పాలేరు వాగు సమీపంలో ఉన్న రైతులు ఆనందంగా ఉన్నారు, కానీ చెరువు పరిస్థితి పట్టించుకునే నాధుడు లేడు, ఈసారి మళ్లీ నన్ను గెలిపిస్తే నా దయవుంచి, మీ చెరువులోకి మోటర్ పంపులను ఏపిస్తాను,అన్నా అతను ఓడిపోయాయి, ఇప్పుడున్న ప్రభుత్వంలోనైనా చెరువు నీళ్ళు నిండుతాయేమో అని కలలు కంటున్నా రైతులు కలలు కలలుగానే నిరాశలవుతున్నాయి, సు ద్ధవాగు తండా గ్రామపంచాయతీ అభివృద్ధి



చెందిందని ఏ ప్రభుత్వంలో కూడా కనరాకపాయ, ఎవరి స్వార్థానికి వాళ్ళు నాయకులు వచ్చి పోతుంటే, ఎలా తీరుతాయి, అన్ని చెరువుల నుండి నాయి మా చెరువు నిండా కపాయ, పేరుకేమో మండలంలో ఫస్ట్ పోలింగ్ బూత్ అభివృద్ధి శూన్యం, తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సహకార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దృష్టికి మా ఊరి అభివృద్ధి కొరకు లోకల్ నాయకులను వేడుకుంటున్న గ్రామస్తులు,

# ఏళ్లుగా స్మశానవాటిక రోడ్డు సమస్య -సుబ్లేడు మాల సంఘం ఆవేదన.

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 నిజం చెప్పుతం న్యూస్,, తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామం మాలవాడ ప్రజలు నాలుగు దశాబ్దాలుగా స్మశానవాటికకు వెళ్లే రహదారి లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వాడలో ఎవరైనా మరణిస్తే మృతదేహాలను తరలించేందుకు గ్రామస్తులు పడరాని కష్టాలు పడాల్సి వస్తోందని మాల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామ పెద్దలు చెబుతున్నట్లు ఎన్నోసార్లు అధికారుల ముందు మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికల సమయంలో వచ్చే ప్రతి నాయకుడు "చేస్తాం చూస్తాం" అంటూ వాగ్దానాలు చేసినప్పటికీ ఎన్నికల అనంతరం ఎవరూ పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించిన వారు, వర్షాకాలంలో మట్టి రోడ్డు పూర్తిగా జారిపడడంతో మృతదేహాలను మోసుకెళ్లడం మరింత కష్టసాధ్యమవుతోందని వాపోతున్నారు. ప్రజలకు కనీస సౌకర్యం కూడా లభించడం లేదని మండిపడిన గ్రామస్తులు, ఇప్పటికైనా అధికార పార్టీ చొరవతో సీసీ రోడ్ నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. స్మశానవాటిక రహదారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు వేడుకుంటున్నారు.

# డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం వ్యవహారం అనుమానస్పదం..




- కూలీల మరణాల వెనక అస్సలు కారణం ఏంటి
- కులీ చనిపోయిన రోజు పోలీసులకు ఎందుకు పిర్యాదు చేయలేదు?
- ఏరియా ఆస్పత్రికి కాకుండా ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించడం వెనుక రహస్యమేంటి.
- వలసదారుల గొంతు నొక్కే ప్రయత్నం ఎందుకు..
- పోలీసులు లోతుగా అధ్యయనం చేసి నిజాలు బయట పెట్టాలి.
- బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు పెరుమళ్ళ సతీశ్...

పాలక వీడు సెప్టెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోనిడెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ఉత్తర ప్రదేశ్ కు చెందిన వలస కులీ మరణం వెనుక అస్సలు రహస్యం ఏమిటి. చనిపోయిన రోజు కాకుండా తర్వాతి రోజు పోలీసులకు పిర్యాదు చేడంలో ఆంతర్యం ఏమిటి. అని తెలంగాణ రాష్ట్ర బి అర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు పెరుమళ్ల సతీశ్ పలు అనుమానాలు లేవనెత్తారు . బుదవారం అయన డెక్కన్ ఫ్యాక్టరీ పరిసరాలను సందర్శించి.అక్కడ వలస కూలీలు అరెస్ట్,మరణం గురించి ఆరా తీశారు. ఈ సంధర్భంగా అయాన మాట్లాడుతు అంతర్ రాష్ట్ర వలస కూలీలకు , స్థానిక పోలీసుల కు మధ్య జరిగిన ఘర్షణకు పూర్తి కారణం డెక్కన్ ఫ్యాక్టరీ యాజమాన్యమే అని తీవ్రంగా ఆరోపించారు. యూపీకి చెందిన కూలీ ఫ్యాక్టరీ కాలనీ లో ఎలా చనిపోయినాడో కూడా తెలియకుండా రాత్రి రాత్రే యజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా ఆ డెడ్ బాడీకి పోస్టుమార్టం కూడా చేయకుండా ఉత్తర ప్రదేశ్ కి పంపించడం వెనుక రహస్యం వుందని అనుమానం వ్యక్త పరిచారు .ఈ సంఘటనపై స్థానికులకు చాలా అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.వ్యక్తి మృతి చెందిన రోజు రాత్రి పోలీసులకు ఫ్యాక్టరీ యజమాన్యం ఎటువంటి సమాచారం ఇవ్వకుండా. ఆ మరుసటి రోజు కూలీలు ధర్నా చేస్తున్నారని ఫ్యాక్టరీ యజమాన్యం స్థానికంగా ఉన్న పోలీసులకు ఫోన్ చేయడంతో , చిన్న గొడవగా భావించిన పోలీసులు తక్కువ సిబ్బందితో వెళ్లడంతో అక్కడ పోలీసులకు వేరే రాష్ట్ర కూలీలకు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరిందన్నరు. దీనినిబట్టి చూస్తే పోలీసులను కూడా పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఫ్యాక్టరీ యాజమాన్యం చేసిందన్నారు . సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కూడా ఒకరోజు ముందు చనిపోయిన యూపీ రాష్ట్రానికి చెందిన కూలీ గురించి మా పోలీసులకు ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదని గానీ, ఆ డెడ్ బాడీని పోస్ట్ మర్డర్ చేయకుండా వేరే రాష్ట్రానికి ఎలా పంపించారని లోతుగా విచారణ చేయకపోవడం తీరును చూస్తే స్థానికుల్లో కొంత అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు. కాబట్టి పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వనందుకుగాను పోస్టుమార్టం చేయకుండా శవాన్ని యూపీకి పంపించినందుకు గాను ఫ్యాక్టరీ యజమాన్యంపై ఆ కాంట్రాక్టర్ పై తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం క్రిమినల్ కేసులను నమోదు చేయాలని కోరారు. ఇంతకుముందు ఎంతమందిని పొట్టన పెట్టుకొని సెటిల్మెంట్ లు చేసుకొని బాధితుల గొంతు నొక్కిందనే కోణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు . సతీశ్ వెంట శ్రీను ,కృష్ణ ,వినోద్ ,లచ్చిరాం ,హనుమ తదితరులు వున్నారు.


# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇళ్లు కేటాయించాలి



**- రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్**

హుజూర్ నగర్ సెప్టెంబర్ 24 నిజం చెపుతాం న్యూస్ ప్రైవేట్ ఉపాధ్యాయుల సొంతింటి కల నిజం కావాలని కోరుతూ, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మరియు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు కి వినతి పత్రం అందజేసారు. రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ప్రైవేట్ టీచర్ల దీన స్థితిని, వారి ఆర్థిక ఇబ్బందులను మరియు . ఎంతో మంది టీచర్లు సరైన జీతాలు లేక, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి అద్దెలు కట్టలేక తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ గొట్టే నాగరాజు యాదవ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు కి వివరించారు. ఈ కష్టాలను అర్థం చేసుకున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు కి సానుకూలంగా స్పందించారు. అర్హులైన ప్రైవేట్ టీచర్లు అందరికీ ఇందిరమ్మ ఇల్లుమరియు "సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లు" కేటాయించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ పట్ల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం ప్రైవేట్ ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, వారి కష్టాలకు ఓ పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా, శ్రీనివాసులు కి అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుని, టీచర్లకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాము అని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు చికాకోళ్ల శ్రీనివాస చారి, నియోజకవర్గ అధ్యక్షు పిల్లి ఆనంద్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎ.విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టే నాగమణి , నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బెల్లంకొండ సునీత, నియోజకవర్గ సహాయ కార్యదర్శి రేపాకుల నాగ ప్రశాంతి , నియోజకవర్గ కోశాధికారి కోల్లపూడిరవి, నియోజకవర్గ ఈసీ నెంబర్ పింగళి నర్సిరెడ్డి, మరియు సభ్యులు ఉమా, ఉష, మౌనిక, వినోద, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారుం

# దుర్గా దేవిని ప్రత్యేక పూజలు చేసిన బోథ్ నియోజకవర్గ



**- యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు**

నేరడిగొండ సెప్టెంబర్ 24(నిజం చెపుతాం ) నేడు నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామంలో దుర్గా కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు దుర్గాదేవి పూజకి హాజరై కుటుంబ సతి సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఇందులో దుర్గదేవి కమిటీ భక్తులు పాల్గొన్నారు



భాగ్యలక్ష్మి దేవాలయంలో తమిళనాడు బిజెపి వైస్ ప్రెసిడెంట్ కుష్బూ తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి తో కలిసి పూజలు అందుకుని బతుకమ్మను ఎత్తుకున్న దృశ్యం

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ సేవ పతకం ఆవిర్భావ దినోత్సం




వేములవాడ,సెప్టెంబర్ 24,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఎన్ఎస్ఎస్. అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ జాతీయ సేవ ఏతకం 1969 – సెప్టెంబర్ 24వ తేదిన ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో భాగంగ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సేవ పతకం ప్రధాన మోటో అయిన "%చీశ్రీ వీవ దీబ్ ఎశీబ%!" నాకోసం కాదు నీకోసం'. లక్ష్యాలను, ఆశయాలను వివరించారు.అంతేకాకుండా ఎన్ఎస్ఎస్ వాలంటర్లు సేవబావాన్ని, సామాజిక స్ఫృహనం కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శరత్ కుమార్, ఎన్ఎస్ఎస్. పిఓ. వి. రవీందర్. అద్యాపక మరియు అద్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు.

# రాజన్న గుడి గోశాలకు 10 విద్యుత్ వీధి దీపాల విరాళం



వేములవాడ,సెప్టెంబర్ 24,(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి రాజన్న గోశాలకు వీధి దీపాలను విరాళంగా అందించారు.హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ (సుమన్ శర్మ) బుధవారం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు.వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ ఉన్నారు.

# మైనారిటీల అభివృద్ధి అంటే కేవలం సబ్సిడీలు కాదు ఈ పథకాలు కుటుంబ పోషణకు తోడ్పడటమే



ఇల్లంతకుంట సెప్టెంబర్ 24(నిజం చెపుతాం ఇల్లంతకుంట మండల కేంద్రం లో నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ జమల్ ఉన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం పేరుతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రక్రియ కు సంబంధించిన పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఈ రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుంది" అని అన్నారు. ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శన అని తేల్చారు.లబ్ధిదారులు ఈ సాయాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలనీ సూచించారు. మైనారిటీల అభివృద్ధి అంటే కేవలం సబ్సిడీలు కాదు ఈ పథకాలు కుటుంబ పోషణకు తోడ్పడటమే కాకుండా, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచుతాయి ఈ పథకాలు తాత్కాలిక సహాయం మాత్రమే కాదు, మైనారిటీల దీర్ఘకాలిక స్థిరమైన అభివృద్ధికి పునాది" అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పథకాలను అమలు చెయ్యాలని మహమ్మద్ జమల్ అన్నారు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు విడాకులు పొందినవారు అనాథలు అవివాహిత మహిళలకు ₹50,000 సాయం.రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు, ఒక్కొక్కరికి ₹1.00 లక్ష గ్రాంట్.మండల నూర్ భాష సంఘం వారు దరఖాస్తు చేసుకోవాలని మండల నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్

# ఎంపి క్యాంప్ ఆఫీస్ ముందు డైలీవేజ్ వర్కర్ల ధర్నా



**- 13వ రోజుకు చేరిన సమ్మె**
**- డైలీ వేజ్ వర్కర్లకు గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి**
**-సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 24( నిజ%శీ% న్యూస్)గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ ఆఫీస్ ఏరియాలో చేస్తున్న సమ్మె బుధవారంనకు 13వ రోజుకు చేరింది. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ క్యాంప్ కార్యాలయం వద్దకు కార్మికులు చేరుకొని ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఎంపీ మంత్రితో మాట్లాడారు. సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో డైలీవేజ్ , కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్లుగా పనిచేస్తున్న వారికి గత 30 సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. 2021 నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇచ్చారు. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జీవో నెంబర్ 64 ను అమలు నిలిపివేయాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని, 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రెండు జతల యూనిఫాం మరియు ఐడి కార్డు ఇవ్వాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ నాయకులు తాజుద్దీన్, మహేష్, నాగేశ్వరరావు,కుర్ర మహేష్, రాంబాబు, ముత్తయ్య, నాగరాజు, మంగలాల్, వెంకన్న, కుమార్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.మంత్రి తో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తా ఎంపీ బలరాం నాయక్ హామీ ఈ కార్యక్రమంలో సిఐటి రాష్ట్ర కార్యదర్శి మధు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు కుంట ఉపేందర్, తాజుద్దీన్ మహేష్ ముత్తయ్య మంగీలాల్ నాగరాజులు పాల్గొన్నారు.

# హోల్ హమాలి సంఘం జిల్లా కార్యదర్శిగా కుమ్మరి కుంట్ల నాగన్న



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 24(నిజం న్యూస్) ఆల్ హమాలి సంఘం (సీఐటీయూ) అనుబంధం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా, మహబూబాబాద్ పట్టణానికి చెందిన కుమ్మరి కుంట్ల నాగన్న సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా మూడవ మహాసభలో జిల్లా కార్యదర్శిగా కుమ్మరి కుంట్ల నాగన్న ఎన్నుకోవడం జరిగింది, నాగన్న 2015 నుండి, కార్మికు ఉద్యమంలో క్రియాశీలకంగా కార్మిక హక్కులకై అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ అనేక కార్మిక రంగ హక్కులకై పోరాటాలు చేస్తూ హమాలి కూలీల హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహి కూలి రేట్ల పెంపుకై క్రియాశీలకంగా పనిచేస్తున్నటువంటి కుమ్మరి కుంట్ల నాగన్న ను మహాసభల్లో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వారితోపాటు 9 మంది ఆఫీస్ బేరర్స్,25 మందితో, జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు జిల్లా కార్యదర్శిగా అప్పగించినటువంటి పదవిని బాధ్యతగా భావిస్తూ రానున్న రోజులలో కార్మికుద్యమాలలో అగ్ర భాగాన నిలుస్తానని హోల్ హమాలి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తానని, తెలిపారు నా ఎన్నికకు సహకరించిన హోల్ హమాలి వర్కర్స్ కు సీఐటీయూ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబాబాద్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన స్రవంతి నాయక్

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 24 (నిజ%శీ% న్యూస్)శ్రీకల్ప సోషల్ సర్వీసెస్ జనగాం వారి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్లు కోర్స్, హెూమ్ నీడ్ ప్రోడక్ట్ షాంపూ, ఫినయిల్, సర్ఫ్ కోర్స్ లలో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించారు.మహబూబాబాద్ పరిసర గ్రామాల్లో ఉండే మహిళలు, యువతలు ఎందరో వాళ్ళ సొంత కాళ్లపై నిలబడాలి అనుకునే వాళ్ళకి మంచి అవకాశం. ఇంట్లో వాళ్లకి చేదోడు వాదోడు గా ఉండాలి అని ఉండే మహిళలకు మీ సంకల్పం కి మేము తోడుగా ఉంటాం అని చైర్మన్ కల్పలత, స్రవంతి నాయక్ తెలిపారు. అందులో భాగంగా మహబూబాబాద్ వాస్తవ్యులు స్రవంతి మోహన్ నాయక్ దంపతులకు కుమారుడు యాషిత్ శ్రీరామ్ నాయక్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమంన్ని ప్రారంభించం అని శ్రీకల్ప సోషల్సర్వీస్ చైర్మన్ కల్పలత




అన్నారు.ఆసక్తి గల మహిళలు నెహ్రూ సెంటర్ దగ్గర కామాక్షి లేడీస్ టైలర్స్ దగ్గరికి వెళ్ళి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. వివరాలకు స్రవంతి నాయక్ 90634 84855 నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు కనుక్కోగలరని అన్నారు.

# ముక్తార్ పాషా ఐదవ,వర్ధంతి సందర్భంగా ప్రముఖుల ఘన నివాళి

బయ్యారం:సెప్టెంబర్.24.నిజం చెపుతాం)బయ్యారం మండలం కొత్తపేటలో సిపిఐ (ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు,ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముఖ్తార్ పాష 5వ వర్ధంతి సభ పార్టీ జిల్లా నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ నిత్యనిర్బంధంలో సైతం విప్లవ రాజకీయాల వెలుగులో చివరి శ్వాస వరకు కామ్రేడ్ ముక్తార పాష పని చేశాడని వారు అన్నారు. రాజకీయ నిబద్ధత,ఆచరణలో పట్టుదల కలిగిన నికర్షణ విప్లవ నాయకుడని వారు అన్నారు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు వదిలి కష్టజీవుల రాజ్యం కోసం,కార్మిక,కర్షకుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం తను జీవించినంత కాలం పనిచేశాడని కొనియాడారు.క్రమశిక్షణకు మారుపేరుగా,చిత్తశుద్ధితో రాజకీయాలను ఆచరించి చూపిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని వారు కీర్తించారు.శత్రువులు దాడులను,తోటి విప్లవకారుల ఘర్షణలను గుండెనిర్బరంతో ఎదుర్కొన్నరని అని తెలిపారు.కామ్రేడ్ ముక్తార్ పాషా అమృత విప్లవ ఉద్యమానికి తీరనిలోటని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవల్సిన గురుతరమైన బాధ్యత మనందరిపై ఉందని వారు పేర్కొన్నారు.ఇదే



ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు తెలిపారు.సంతాప సభలో రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు,ఊకే పద్మ,యాకన్న,పుల్లన్న,గుగులోత్ సక్రు, ఏపూరి వీరభద్రం పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ,పూనెం బిక్షం,తుడుం వీరభద్రం,తోకల వెంకన్న, రామచంద్రుల మురళి,రామగిరి బిక్షం, నేతకాని రాకేష్,బానోత్ నరసింహ, బానోత్ హెూలీ,యాకూబ్ పాష,గౌని భద్రయ్య,ఇర్రి రవి,గణేష్,వీరభద్రం, బొల్లం సోమక్క, దొడ్డి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన విలిన సభ





బయ్యారం:సెప్టెంబర్. 24.(నిజం చెపుతాం) సిపిఐ( ఎంఎల్ )న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూ షనరి,రెండు విప్లవ సంస్థల విలీన సభ, బుధవారం అమరుడు కామ్రేడ్ ముక్తార్ పాషా ప్రాంగణం,గాంధీ సెంటర్ క్రీడా మైదానం లో జరిగింది.సభకు ముందు బయ్యారం సంత రోడ్ నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా ఎస్బిఐ బ్యాంకు నుండి గాంధీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత కామ్రేడ్ మేక రామ్ రెడ్డి, కామ్రేడ్ సనప పొమ్మయ్యలు వహించారు. సభ ప్రారంభంలో గోదావరి లోయ విప్లవోద్యమంలో అమరులైన వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ విప్లవ పాటలతో సభ ప్రారంభమైంది. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూ షనరి, రాష్ట్ర సెంటర్ నాయకులు కామ్రేడ్ కే అనంతరెడ్డి లు ప్రసంగిస్తూ.. విప్లవోద్యమంలో మితా వాదం, అతివాదం తీవ్ర నష్టాలు కలిగించిందని, మిత వాదం, ఈనాడు విప్లవోద్యమానికి తీవ్ర ప్రమాదకరంగా మారిందన్నారు. దేశంలో పాలకవర్గాలు స్వదేశీ , విదేశీ సంపన్న వర్గాలకు సేవ చేస్తున్నాయని, దేశ సంపదను దోచిపెట్టడంలో మునిగాయని అన్నారు. ఈ అర్థవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూలదోయడానికి రూపొందించుకున్న విప్లవ కార్యక్రమాన్ని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాటల వెలుగులో పనిచేయడానికి రెండు విలువ సంస్థలు సుదీర్ఘంగా చర్చించుకుని విలీనమయ్యాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజాన్ని ప్రయోగిస్తూ లౌకికవాద శక్తులను, విప్లవశక్తులను, ప్రశ్నించే గొంతులను, హత్య చేయడం, నల్ల చట్టాలను ప్రయోగించి జైళ్ళలో పెట్టడం, మామూలు అయిందని అన్నారు. మధ్యభారతంలో అడవుల్లో ఉన్న కనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు దారదత్వం చేయడాన్ని, ఆదివాసి ప్రజలపై దారున హింసకాండను ప్రయోగిస్తుంది. నేడు ఆపరేషన్ కగారు పేరుతో అంతిమ యుద్ధం చేస్తూ వందల మందిని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యాకాండను జరుపుతుందని అన్నారు. ఈ సభలో కామ్రేడ్ బానోత్ ఊక్లా, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కామ్రేడ్ మల్లేష్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ ఎస్.కె మదార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఐ (ఎంఎల్) రామకోటి ఏ. ఐ. కె. యం. యస్, రాష్ట్ర నాయకులు, న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోలూరి శ్రీనివాస్, కామ్రేడ్ బానోత్ రామ్ సింగ్ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ , ప్రజాసంఘాల, జిల్లా, రాష్ట్ర నాయకులు గొగ్గల పాపారావు, రామచంద్రు, కే భాస్కర్ రెడ్డి, బండపల్లి వెంకటేశ్వర్లు, కవిత, హెచ్ యాకయ్య, అరుణోదయ నాయకులు దంతాల నారాయణ, బుజ్జయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, పి వై ఎల్ నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయితి

రామగుండం సెప్టెంబర్ 24, (నిజం న్యూస్) అధికారికంగా ప్రకటించిన జిల్లా విద్యాధికారి మాధవి జర్నలిస్టుల పిల్లలకి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా..అన్ని ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజుల్లో రాయితీ ప్రకటించాలని సంవత్సర కాలంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా చేసిన,పోరాట ఫలితంగా..పెద్దపల్లి జిల్లా విద్యాధికారి అధికారికంగా బుధవారం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న, విద్యాసంస్థల్లో..ఫీజు రాయితీ ఆదేశాల పత్రము జారీ చేయడం సంతోషించదగ్గ విషయమని,కల్లేపల్లి కుమార్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి పోరాటానికి సహకరించిన డిజెఎఫ్ సభ్యులందరికీ,ఈ విజయాన్ని అంకితం చేస్తున్నానని కల్లెపల్లి కుమార్ అన్నారు.ఫీజు రాయితీ కోసం ఈ అధికారిక పత్రాన్ని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా..ఉన్న జర్నలిస్టులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా.. రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిల్లి రాజా మౌళి





మాట్లాడుతూ...డిజెఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్,ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ లు,వారి హయాంలోని జిల్లా కమిటీ కృషి ఫలితంగా ఈ హక్కును సాధించడం జరిగిందనీ,ఈ సదవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా.. కోరారు.ఈ సందర్భంగా వారికి రామగుండం నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నుండి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిగా కె. శ్రీనివాస రావు అదనపు బాద్యతలు స్వీకరణ.

మహబూబాబాద్, సెప్టెంబర్.24, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)జిల్లాలో ఎస్సి కార్పొరేషన్, కార్యనిర్వాహక సంచాలకులు (ఈడి) గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాసరావు అదనంగా మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిగా నేడు ( డి ఎస్ సి డి ఓ ) బాద్యతలు స్వీకరించారు. గతములో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (ఎఫ్ ఎ సి) గా, జిల్లా యువజన మరియు (కీడల అధికారి (ఎఫ్ ఎ సి) గా, మరియు మునిసిపల్ కమిషనర్, డోర్నకల్ ( ఎఫ్ ఎ సి ) గా మరియు వివిధ హెూదాలలో విధులు నిర్వహించారు.



# పండుగల నేపథ్యంలో పట్టణంలోని పారిశుద్ధ్య సమస్య

**- పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**
**- వెంటనే చెత్తాచెదారం శుభ్రం చేసిన కార్మికులు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,24 (నిజ%శీ% న్యూస్ )మున్సిపాలిటీ పరిధిలోని పండుగ నేపథ్యంలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ నేడు 22వ వార్డులో మున్సిపల్ అధికారులకు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గారికి సమస్యను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి స్వయంగా చూపించి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు ముఖ్యంగా వార్డుల్లో వివిధ ప్రాంతాల్లో శివారు కాలనీలో వీధుల్లో ఈ సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు



ప్రత్యేక చొరవ చూపి వెంటనే శుభ్రం చేసే విధంగా గ్యాంగ్ వర్క్ లు నిర్వహించి పారిశుధ్య సమస్య లేకుండా చేయాలని కోరారుఈ సందర్భంగా 22వ వార్డులో బి అజయ్ సారధి రెడ్డి కూరగానే వెంటనే కంకర బోర్డ్ లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వీరవెల్లి రవి డి రమేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 24: భూపాలపల్లి జిల్లాలోని ఆస్పత్రులలో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగినది అని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధార పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నటువంటి మండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహా ముత్తారం ఆజాంనగర్ నందు విడుదలవారీగా ఆశలకు




ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ కవిత గైనకాలజిస్ట్, డాక్టర్ అనీషా గైనకాలజిస్ డాక్టర్ సుధాకర్ పీడియాట్రిషన్, ప్రసాద్ సోషల్ వర్కర్, శ్రీదేవి డెమో, శౌరిల్లమ్మ డిపిహెచ్ఎన్ఓ మొదలగు వారు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**



బయ్యారం:సెప్టెంబర్.24.(నిజం చెపుతాం)బతుకమ్మ,దసరా పండుగకు ముందే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద కుటుంబాలు కూడా సంతోషంగా ఉండేలా జీఎస్టీ సంస్కరణలను అమలులోకి తెచ్చాడని, జీఎస్టీ సంస్కరణలు పేదలకు వరమైతే.. వ్యాపారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని బిజెపి బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతు పేద కుటుంబాలకు రోజువారి ఖర్చులు తగ్గించే విధంగా నిత్యవసర వస్తువులపై 5 శాతం నుంచి జీరో శాతం పన్నుల వరకు తగ్గించడం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు.ద్విచక్ర వాహనాలు, టీవీలు, ఏసీలు, సిమెంట్ ధరలు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ద్వారా మధ్యతరగతి ప్రజానీకానికి ఉపశమనం లభించిందన్నారు.వ్యవసాయ యంత్రాలు,నీటిపారుదల పరికరాలు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు.మోదీ ప్రభుత్వం ఎప్పటిలాగే రైతు స్నేహపూర్వక ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు.మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డ్రింక్స్, లగ్జరీ వస్తువులపై 40 శాతం ఉపయోగపడే శాతం పన్ను విధించారని,హెల్త్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి జీరో శాతానికి తగ్గించి పిల్లలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా మోడీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో విద్యార్థులకు వస్తువులకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చిందన్నారు.గత కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోయరని,ఇటు తెలంగాణలోనూ..ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై విపరీతంగా ట్యాక్స్ లు వేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని శ్రీనివాస్ ఆవేదనను వ్యక్తం చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ కు మరోసారి వినతిపత్రం

**- జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 24 ( నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాన్ని నెహ్రూ పార్కు దగ్గర సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ఉన్న డివైడర్ వద్ద ఏర్పాటు చేసుకోవడానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఓబిసి చైర్మన్ ఓర్సు తిరుపతి ల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు మరోసారి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్కు దగ్గర సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే దంపతుల జయంతి,



వర్ధంతులతో పాటు పలు సామాజిక ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంగణాన్ని జ్యోతిరావు పూలే జంక్షన్ గా నామకరణం చేయడం జరిగిందని అన్నారు. పూలే దంపతుల విగ్రహా ఏర్పాటు కోసం గతంలో అనగా 26 అక్టోబర్ 20 అక్టోబర్ 2024 న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున భవిష్యత్తు తరాలు స్ఫూర్తిని ఇచ్చే మహనీయులైన జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహా స్థాపన ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఓబిసి చైర్మన్ కోర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కురిమిల్ల రమేష్, వరంగల్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, మంగిశెట్టి సారంగం, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతే, ప్రభుత్వ లక్ష్యం: డీఐఈఓ

**- జూ. కళాశాలల్లో తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం**




నర్సంపేట మండలం 24సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్ ):ప్రభుత్వ జూ. కళాశాలల్లో విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ గారి ఆదేశానుసారం బుధవారం నాడు నర్సంపేట, నెక్కొండ ప్రభుత్వ జూ.కళాశాలల్లో నిర్వహించబడిన తల్లిదండ్రులు-ఆధ్యాపకుల(పీటీఎం) సమావేశాలల్లో పాల్గొని పలు అంశాలను తెలియ జేసారు. విద్యార్థుల, అధ్యాపకుల హాజరు మెరుగుదల కోసం ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్ ఆర్ ఎస్) పద్ధతిని, పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ సంస్థలతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. కళాశాలల్లో వసతుల మెరుగుదలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసుకొని మైనర్ రిపేర్లు, ఆట సామాగ్రి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. కళాశాలల్లో నిర్వహించే అంతర్గత పరీక్షలు, పలు క్రీడా-సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అన్నారు. విద్యార్థుల సర్వాంగీణ వికాసం కోసం ప్రభుత్వ పరంగా తీసుకునే చర్యల్లో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సంపత్ కుమార్, టీచింగ్ , నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్**



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 24(నిజం చెప్పుతాం)తొర్రూరు మండలంలోని నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేయాలి సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి రెండు పడక గదుల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి ఉన్న ఇండ్లను గత ప్రభుత్వం పంచకపోగా. ప్రజాపాలన వచ్చిందంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపిస్తే రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇండ్లు పంపిణీ చేయకుండా విస్మరించడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. రాజకీయ నాయకులు మారిన ఏమున్నది గర్వకారణం అని అనేలా గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏమున్నది అనిపించేలా ప్రస్తుత ప్రభుత్వ వ్యవహారం ఉన్నదని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల లాగానే పూటకో మాట చెప్పి కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుందని.. ఇప్పటి వరకు పంపిణీ చేయకుండా ఉండడం సరి కాదని ఇప్పటికైనా పూర్తయిన డబల్ బెడ్ రూములు అర్హులైన నిరుపేదలకు అందించాలని సిపిఐ మండల సమితి డిమాండ్ చేస్తుంది.

# సామాజిక సేవకు ప్రతిరూపం ఎన్ఎస్ఎస్

%-%ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ నారాయణ



తొర్రూరు సెప్టెంబర్ 24(నిజం చెప్పుతాం)సామాజిక సేవకు ప్రతిరూపం జాతీయ సేవా పథకం అని ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ అన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చింతలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరంను జిల్లా కోఆర్డినేటర్ బుధవారం సందర్శించారు. గ్రామానికి రక్షిత మంచినీరు అందించే ఓపెన్ వెల్ బావి చుట్టూ ఉన్న చెత్తాచెదారం, ముండ్ల కంపను, వ్యర్థాలను విద్యార్థులు తొలగించారు. విద్యార్థులతో కలిసి నారాయణ శ్రమదానం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణతో కలిసి ఈసం నారాయణ మాట్లాడారు. 1969 నుంచి ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక శిబిరాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కాకతీయ యూనివర్సిటీ కి రూ. 61 లక్షలు కేటాయించిందని తెలిపారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ప్రతినిధులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేరుతో మోడీ పేదల పై కుట్ర




తొర్రూరు సెప్టెంబర్ 24(నిజం చెప్పుతాం) జీఎస్టీ పేరుతో 100 కోట్ల మంది భారతీయులను ప్రధాని మోడీ మభ్యపరిచే కుట్ర చేస్తున్నారని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా పూలే విగ్రహం వద్ద కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం అంశంపై సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా 8 లక్షల కోట్ల రూపాయలను జీఎస్టీ పేరుతో వసూలు చేసిన మోడీ నేడు 22వ తేదీ నుండి స్లాబ్ రేటు తగ్గించామని పండగ చేసుకోమని చెప్పటం సిగ్గుచేటని అన్నారు. ప్రజలలో రోజురోజుకు తగ్గుతున్న కొనుగోలు శక్తిని దృష్టిలో ఉంచుకొని మిగులుతున్న వస్తు ఉత్పత్తిని పెంచి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు సమకూర్చడం కోసమే తాజా జీఎస్టి తగ్గింపు వెనుక ఉన్న అసలు వాస్తవమని అన్నారు. దేశ ప్రజలపై మోడీ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే పెట్రోల్ డీజిల్ ఆహార ఉత్పత్తులపై జీఎస్టీ ని మినహాయింపు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. 152 సంవత్సరాల క్రితం మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ లక్ష్యమైన కుల నిర్మూలన చైతన్యాన్ని పెంపొందించడానికి సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ దాని అనుబంధ ప్రజా సంఘాలు నిరంతర కృషి చేస్తున్నాయని అన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కాలం చెల్లిన మన ధర్మాన్ని విద్యారంగం రూపంలో అమలుకు పునుటుందని మరోవైపు రైతు కార్మిక వ్యతిరేక విధానాలతో కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తున్నారని ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అధ్యక్షత వహిస్తూ సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రామ గ్రామాన కుల నిర్మూలన అవగాహన సదస్సులు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో లిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కమిటీ సభ్యులు జక్కుల యాకయ్య సేగ్గం యాకయ్య చింతా నవీన్ తో పాటు అర్వపల్లి వెంకన్న దొడ్డ కేశవులు వడ్లకొండ లక్ష్మయ్య మాచర్ల మురళి, కృష్ణమూర్తి యాకయ్య సాయిలు ప్రభాకర్ చంద్రయ్య బాలు దేవేందర్ సంతోష్ వెంకటయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# భువనగిరి కలెక్టరేట్ వద్ద పాడి రైతుల ధర్నా



ఆలేరు సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి కలెక్టరేట్ ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పాడి రైతులు ధర్నా నిర్వహించారు.గత 4 నెలలుగా 8 పాల బిల్లులు ఆపివేయడం మదర్ డైరీ పాలక వర్గానికి న్యాయమా?అంటూ ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి,జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవులను,గేదెలను పోషించడానికి అయ్యే ఖర్చులు,దాణా వ్యయం,ఇతర అవసరాల నిమిత్తం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,మదర్ డైరీ పాలక వర్గం రైతులను నట్టేట ముంచుతోందని ఆరోపించారు.గతంలో లాభాల్లో నడిచిన మదర్ డైరీ అవినీతి,అక్రమాల కారణంగా నష్టాల్లోకి జారిపోయిందని,రైతుల బకాయిలు చెల్లించలేని స్థితికి చేరుకుందని విమర్శించారు.ఈ సందర్భంగా వారు పెండింగ్‌లో ఉన్న 8 పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ధర్నాలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్, పలువురు పాల సొసైటీ చైర్మన్లు, పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# సేవా తరుణి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



తొర్రూరు సెప్టెంబర్ 24 (నిజం చెప్పుతాం)లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆఆధ్వర్యంలో అధ్యక్షతన మంగళవారం రాత్రి పట్టణ కేంద్రంలోని లయన్స్ భవన్ లో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. సేవా తరుణి సభ్యులందరూ అలనాటి బతుకమ్మ పాటలు కోలాటాల మధ్య ఆటపాటలతో చిన్నపిల్లల వలె తమని తాము మైమరిచిపోయి మూడు గంటల పాటు ఎంతో సరదాగా, ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పూలతో నిర్వహించే ఏకైక పండుగ దేశంలోనే బతుకమ్మ పండుగ అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన వని వాటిని అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లయన్ లేడీ ఆఫ్ ద డిస్టిక్ లయన్ డాక్టర్ రాజేశ్వరి,తొర్రూరు క్లబ్ లయన్ పెద్దలు పి డి జి లయన్ డాక్టర్ గీతా రాజేందర్ రెడ్డి, గ్యాట్ లీడర్స్ లయన్ టి.విజయ వెంకట్ రెడ్డి, లయన్ డాక్టర్ రాధా కిరణ్ కుమార్, లయన్ ఆర్. శ్రీదేవి వెంకన్న, లయన్ యాదగిరి రెడ్డి, సేవా తరుణి చార్టెడ్ ప్రెసిడెంట్ అండ్ జివిల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద, రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్, జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, లయన్ రజిత, లయన్ వజినపల్లి శైలజ,లయన్ మాధవ పెద్ది వాణి,సెక్రటరీ లయన్ కూన పద్మావతి, ట్రెజరర్ వేముల మంజుల, సేవా తరుణి మిత్ర బృందం పాల్గొన్నారు.

# హైవే రోడ్డు పై ఆధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీసులు

బయ్యారం:సెప్టెంబర్.24.నిజం చెపుతాం)మహబూబాబాద్ ఎస్పి ఆదేశానుసరం బయ్యారం మండలంలో పోలీసులు నిఘా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు.అధునాతన టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలను అమర్చే విధంగా చర్యలు తీసుకున్నారు.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై రామాలయం నుంచి రామచంద్ర పురం వెళ్లే మార్గంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.మండలంలో అసాంఘిక చర్యలు జరుగకుండా కెమెరాల సహాయంతో పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని స్థానిక ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాజావుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.




# ఆలేరు లో కామ్రేడ్ ముక్తార్ పాషన్న అయిదవ వర్ధంతి సభ



ఆలేరు సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలో ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు కామ్రేడ్ ముక్తార్ పాషన్న అయిదవ వర్ధంతి సభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ మాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యునిగా,ఐఎఫ్‌టియు అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ రైతులు,కూలీలు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలను నిర్మించారని తెలిపారు.ప్రజలకు విముక్తి నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమని ఆయన నమ్మకం కలిగించారని అన్నారు.కరోనా కాలంలో కామ్రేడ్ పాష మరణం భారత కార్మిక వర్గ పోరాటాలకు పెద్ద నష్టమని,ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి వర్గ చైతన్య స్పృహతో పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో మోడీ బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో కోట్లాది రూపాయల భారాన్ని ప్రజలపై మోపి నడ్డి విరిచిందని,ఇప్పుడు తగ్గింపుల పేరుతో మోసం చేస్తోందని ఆయన విమర్శించారు.అలాగే గత 11 సంవత్సరాలుగా పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్రంగా నలిగిపోయారని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజలు ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. భిక్షపతి, జిల్లా నాయకులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులలో పోషకాహార లోపం రాకుండా జాగ్రత్త తీసుకోవాలి

**- గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. శ్రీనివాస్**



మునుగోడు సెప్టెంబర్ 24 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారాలు తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగావంతులు పుడతారని చిన్నపిల్లలకు పోషక విలువలు కలిగిన పదార్థాలు పెట్టాలని సూచించారు తర్వాత పిల్లల తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిహెచ్ పద్మ, అంగన్వాడి టీచర్లు అండాలు, సుజాత, యాదమ్మ, ఆయాలు మారెమ్మ, పద్మ, మరియు ఆశా కార్యకర్తలు పిల్లల తల్లులు తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొన్నారు...

# దండు మల్కాపురం గ్రామంలో భవానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**- కుంకుమార్చన,అన్న వితరణ కార్యక్రమం**




చౌటుప్పల్,సెప్టెంబర్24( నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపురం గ్రామంలో భవాని ఫౌండేషన్ 98-99ఆధ్వర్యంలో నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వాహించారు.అనంతరం అన్న వితరణ చేశారు.అమ్మ వారు అన్న పూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈడుద్దుల ఇంద్రసేన,ముదిగొండ వెంకటేష్,ఉదరి మహేందర్,రేగిషితుల రంగయ్య,బండారు లింగస్వామి,సుక్క కృష్ణ, ఈడుద్దుల మహేందర్,బండారి పొన్ని,ఎల్లంకి బాలు,నార్లకొండ ఐలయ్య,ఎండి అంజాద్,ఈడుద్దుల ప్రేమ్ కుమార్,సులోచన, వనజ,ముదిగొండ పారిజాత,అఖిల,శ్రావ్య, కర్ణ,అనురాధ,నవ్య తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి లో అన్న సంతార్పణ

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్24:(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మాధవనగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారం లో దర్శనం ఇస్తారు కావున ఈ సందర్భంగా అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ అన్న సంతార్పణ దాతలు శ్రీ తాటి గిరిప్రసాద్- అర్చన, శ్రీ రచ్చ సురేష్ - సౌమ్య, శ్రీ రాగుల పాండు- శైలజ, శ్రీ కర్నాటి బాలరాజు- సుధారాణి, శ్రీ పొట్టభత్ని శేఖర్ - స్వప్న, శ్రీ దోర్నాల వెంకటేశం -పల్లవి, శ్రీ భత్తుల శ్రీనివాస్ - మంజుల,శ్రీ దోర్నాల కైలాసం - రూపశ్రీ తవుటం బాలనర్సయ్య - చందన, శ్రీ సూరపల్లి పెంటయ్య - సరస్వతి,శ్రీ మచ్చ రాజుయాదవ్ - అనుష్క ఈ సందర్భంగా ఉత్సవానికి హాజరైన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి ఏటా నవరాత్రుల సందర్భంగా అన్నవితరణ,ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు రాజీవ్ నగర్ కాలనీ, భద్రావతి కాలనీ,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 12 ఏళ్ల సమస్యను పరిష్కరించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన గుంటి బాలక్రిష్ణ నివాస స్థల పట్టా కోసం 12 సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన నివాసస్థల పట్టా ఇవ్వలేదు. గ్రామ నాయకులు ఎవరూ సహకరించలేదు.ప్రభుత్వ కార్యాలయల చుట్టూ తిరగడం తప్ప సమస్యను ప్రభుత్వ అధికారులు పరిష్కరించిన దాఖలాలు లేవు అని తెలిపారు.ఆఖరి ప్రయత్నం గా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో ప్రజావాణి లో తన సమస్యను తెలుపగా ప్రజావాణి ఇంచార్జ్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతో గుంటి బాలక్రిష్ణ నివాస స్థల పట్టా ఇవ్వడం జరిగింది.గుంటి బాలక్రిష్ణ తన 12 ఏళ్ల సమస్య పరిష్కారం అయినా సందర్భంగా గుంటి బాలక్రిష్ణ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని శాలువాతో సన్మానించి ,కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి

**- పరిష్కారానికి ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులతో కమిటీ**

**- అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యల్నీ గుర్తించాము**



యూ కొత్తపల్లి మండలం (నిజం న్యూస్) సెప్టెంబర్ 24ఫార్మాస్యూటికల్ పరిశ్రమల ప్రభావం వల్ల తమ జీవనోపాధి మీద ఏర్పడుతున్న ప్రభావాలను గురించి ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు వ్యక్తపరచిన ఆందోళనలు, వారి సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం నేను శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నాను. అయితే వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. మీరు ప్రస్తావిస్తున్న ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను.కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తాము. ఇందులో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాము. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధుల మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి ఈ కమిటీ చర్చిస్తుంది. ఈ కమిటీ మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించడమైనది. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బ తిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించాను. ఇందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించాను. అలాగే మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులకు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశాను. ఈ అంశాలపై కమిటీ నివేదిక కోసం ఎదురుచూడకుండా ప్రాధాన్యంతో పరిష్కరించాలని తెలిపాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుంది. ఈ క్రమంలోనే ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాను. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తాము. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత, నేను స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తాను.

## పనిగంటల పెంపు నిర్ణయం కుటమీ ప్రభుత్వ మరణశాసనం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ కల్కట్రేట్ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 24:-

రాష్ట్ర కూటమి ప్రభుత్వం పనిగంటల పెంచుతూ చేసిన తీర్మానాన్ని తక్షణం రద్దుచేయాలని, మహిళలచే రాత్రి వేళల్లో పనిచేయించడం మానుకోవాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలక్టరేట్ వద్ద నిరసన శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి ప్రారంభించారు.ఈ శిబిరానికి మద్దతుగా ఐసీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, రైతుకూలి సంఘం నాయకులు వల్లూరి రాజబాబు, లిబరేషన్ నాయకులు నాగేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్, పౌరసంక్షేమ సంఘం నాయకులు దూసర్లపూడి రమణరాజు, యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వానికి పనిగంటల పెంపు నిర్ణయం మరణ శాసనంగా మారుతుందన్నారు. మూడు షిఫ్టులు, రెండు షిఫ్టులుగా మారడంతో ప్రతీ ముగ్గురిలో ఒకరి ఉపాధి పోతుందని, నిరుద్యోగులకు ఉపాధి అనేది కలగా మారిపోతుందని విమర్శించారు. పగలే మహిళలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం రాత్రి వేళల్లో మహిళలు పనిచేయించడం మానుకోవలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త సర్వేలో అధిక పనిగంటలవల్ల 30శాతం కార్మికులలో హృద్రోగ మరణాలు పెరుగుతున్నాయని, సుదీర్ఘ పనిగంటల వల్ల కార్మికుల మానశిక సమస్యలు పెరుగుతాయని, సరుకుల క్వాలిటీ పడిపోయి అంతర్జాతీయ పోటీలో నిలబడలేకపోతున్నాయని తెలిపిందన్నారు.

## మానికిరెడ్డి కి పీస్ ఐకాన్ 2025 అవార్డు

**- కాకినాడ జె.ఎన్.టి.యు ఉప కులపతి ప్రొఫెసర్ ప్రసాద్ చే ప్రదానం**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 24:-గ్లోబల్ పీస్ డే ను పురస్కరించుకొని గ్లోబల్ పీస్ %ం% కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జె.ఎన్.టి.యు లోని వి.సి ఛాంబర్ లో మానికిరెడ్డి హెల్త్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. మానికిరెడ్డి సత్యనారాయణకు ప్రతిష్టత్మక పీస్ ఐకాన్ 2025 అవార్డును యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ సి.ఎస్. ఆర్.కె ప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా మానికిరెడ్డి సత్యనారాయణ గత 30సంవత్సరాలనుండి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. సమాజానికి మానికిరెడ్డి ఆదర్శమని, ప్రపంచశాంతికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతీఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక వేత్తలు డా. అద్దంకి రాజా యోనా, డా. తురగా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు







**- తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గంధం రాములు**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 24 (నిజం చెపుతాం)**

ఎంబీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం చేత నిర్వహించబడిన బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ఎంబీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.పద్మావతి ,తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గంధం రాములన్న, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.వెంకట్రాములు గారు, రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు డాక్టర్.టంకర శివప్రసాద్ యాదవ్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు భూషణ్ గౌడ్, బండి ఆనంద్, రాష్ట్ర మహిళా కార్యనిర్వక అధ్యక్షురాలు అనిత జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీవల్లి,జిల్లా సభ్యులు ఆంజనేయులు, కోమట్ల మల్లేష్ యాదవ్ పరశురాం సంతోష్ పోలీస్ రాజు, రాజేందర్, మహేష్, ప్రవీణ్ కుమార్, అశోక్ గౌడ్, నరేష్ యాదవ్, నవీన్, సంతోష్ నాయక్, మహిళా నాయకురాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 24..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణంలోని లయన్ జి.వి.రావు మోడరన్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సభాధ్యక్షుడు ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... విద్యార్థుల్లో సృజనాత్మక విలువలు పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఈ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయంతో శ్రద్ధగా చదివి మంచి భవిష్యత్తు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి రావు మాట్లాడుతూ.... ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశం మనదని, అటువంటి యువత దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. తమ విద్యార్థులు అకాడమిక్ ఫలితాల్లోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రత్యేకతను చాటుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2 రోజు ఉద్యమించిన గంగపుత్రులు

**- పెద్ద ఎత్తున నిరసనలో పాల్గొన్న మత్స్యకారులు మహిళలు**



యు కొత్తపల్లి మండలం (నిజం న్యూస్) సెప్టెంబర్ 24కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో తిరిగి రెండవ రోజు మత్స్యకారుల ఉద్యమాన్ని ఉదయం 6 గంటలకు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు మత్స్యకర నాయకులు మత్స్యకారులు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు 11 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగలి వారి యొక్క బృందం సభా ప్రాంతంలోకి వచ్చి వారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ చర్చించిన విషయాలను వారి మధ్య వివరించడం జరిగింది. అందులో భాగంగా మత్స్యకారులు వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను వారు తీరుస్తారని ప్రత్యేకంగా వారు కెమికల్ ఫార్మా కంపెనీలు వాటి వల్ల వచ్చే కలుషితాలు వల్ల పసికారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అది పవన్ కళ్యాణ్ గారు దృష్టికి వెళ్లి వారు తమను ఇక్కడికి వెళ్ళమని ఆదేశించారని వారి మాటగా జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది అనంతరం వారు వెళ్ళిన తర్వాత మత్స్యకారులందరూ మాకు మా ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ వచ్చి చెప్తేనే ఈ ఉద్యమాన్ని విరమిస్తామని పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు అనంతరం ఐదు గంటల తర్వాత మరల చర్చలు జరిపి పవన్ కళ్యాణ్ గారు అక్టోబర్ రెండవ తారీకు నుండి పదవ తారీకు వరకు మధ్యలో ఏదో ఒక రోజు వచ్చి మత్స్యకారుల సమక్షంలో కూర్చొని వారి సమస్య పరిష్కరిస్తారని వారు హామీ ఇవ్వడం జరిగింది అందుకు కొందరు మత్స్యకారులు ఇబ్బంది పడిన మత్స్యకార పెద్దలు వారిని మా మాటగా ఒప్పిస్తామని చెప్పి పెద్దలు నిరసనను వాయిదా మాత్రమే వేస్తామని ఒకవేళ పవన్ కళ్యాణ్ గారు రాని ఎడల మరల 11 వ తారీకు నుంచి ఉద్యమం మరింత క్షేత్రస్థాయిలో తీసుకెళ్తామని దీనికి పరిష్కారం దొరికే వరకు పోరాటం ఆగదని మత్స్యకార పెద్దలు మత్స్యకారులు భీష్మ కంఠంతో చెప్పడం జరిగింది

## ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వం మెడలు వంచాలి





మొదటిపేజీ తరువాయి..

ఏ సందర్భం వచ్చిన ప్రభుత్వానికి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలు మళ్లీ మోసపోవద్దని అన్నారు. యూరియా కోసం మహిళలు లైన్లో నిలబడటం ఏంటని ఇంతకన్నా సిగ్గుచేటు ప్రభుత్వానికి ఇంకొకటి ఉ ఒడదని ఘాటు వ్యాఖ్యలు చేశారు, ప్రజలు కేసీఆర్ ఇచ్చిన కనీస వసతులను కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారని, ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వం మెడలు వంచాలని, యూరియా సమస్య ఎప్పుడు తీరుస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో పోలీస్ శాఖ తప్ప మరి ఏ ఇతర శాఖ పనిచేసే దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు సమస్యలు చెప్తే వినలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని ఆరోపించారు. గ్రామాల్లోకి వెళ్లాలంటే పోలీస్ సెక్యూరిటీ లేకుండా వెళ్లలేని స్థితిలో ఎమ్మెల్యేలు మరియు కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు , కేసులు,పోలీసులు,జైలు ఇవి ప్రజలను భయపెట్టలేదని అన్నారు. అనేక హామీలు ఇచ్చి మహిళలను రైతులను మోసం చేసిన ఘనత మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. అలాగే మృతిచెందిన మహిళా రైతు పాతులోతు దస్సి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీందర్ నాయక్, నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రాకేష్ రెడ్డి, మరియు ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాల రాస్తే సహించం

**- పని గంటల పెంపు విరమించుకోవాలి**

**- కార్మికుల,ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్....**



కాకినాడ,సెప్టెంబర్ 24 (నిజం ప్రతినిధి): అసెంబ్లీ సమావేశాల్లో పనిగంటల పెంపదలను ఆమోదించడంపై నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక జిబి టి వద్దనున్న మస్తార్ల కార్యాలయాలు వద్ద నిరసన ఆందోళన జరిగింది. ఈ నిరసనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాల రాస్తే సహించేది లేదని, ఉద్యోగుల కార్మికులపై పనిభారం మోపెందుకే పని గంటల పెంపు అని, పని గంటల పెంపుదల తక్షణమే విరమించుకోవాలని, కార్మికుల,ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉద్యమిస్తూ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. పని గంటల పెంపుదల కార్పొరేట్ వ్యక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అదాని, అంబానీలకు లాభం చేకూర్చేందుకు, వారికి కొమ్ముకాస్తూ కార్మికుల రక్తమాంసాల శ్రమను దోచి పెట్టేందుకే, ఈ రాష్ట్ర ప్రభుత్వం పని గంటల్లో పెంపుదల చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగాలను ఒక్కొక్క రంగాలుగా ప్రైవేటీకరణ చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం సన్నతిద్ధమవుతుందని, ఎనిమిది గంటల పని దినాలు కార్మిక చట్టంలో ఉన్న హక్కులని, 8 గంటల పని దినాలు అమలకు ఎన్నో పోరాట ప్రాణ త్యాగాలు చరిత్ర ఉన్నదన్నారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పని గంటల పెంపు దినులను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు.ఉద్యోగులను, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుంటే పని దినాలు పెంచుతుంటే అసెంబ్లీ సమావేశాల్లో వారి ఓట్లతో నెగ్గిన ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని, ఎందుకు వ్యతిరేకించలేదని, వ్యతిరేకించలేని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని ఆయన అన్నారు. పని గంటల పెంపుదలపై పరిశ్రమంలో పనిచేస్తున్న ప్రతి కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు పని గంటల పెంపుదలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని, పని గంటలు పెంపుదలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తు అందాకారం అవుతుంది, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని అని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, లక్ష్మణ్, వీరబాబు, దుర్గా, మహేశ్వరి, కావయమ్మ, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సినీ అవార్డుల ప్రదానం.. మురిసిన తెలుగు బలగం



71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను గత ఆగస్టు 1న ప్రకటించిన సంగతి తెలిసిందే. 2023లో విడుదలైన సినిమాలు, నటులు, సాంకేతిక నిపుణులకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. ఈ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు పురస్కారాలను, ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు.ఇదే వేదికపై ప్రతి ష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును మోహన్‌లాల్‌కు అందజేశారు. అంతకుముందు ఆయన శాలువా సత్కారాన్ని స్వీక రించారు. ఇక జాతీయ అవార్డులకు సంబంధించి ఈసారి ఉత్తమ నటుడిగా ఇద్దరికి ప్రకటించిన విషయం విదితమే. ఈ అవార్డును షారుక్‌ఖాన్ (జవాన్), విక్రాంత్ మా స్సే (12%ఫ్ట్ర% ఫెయిల్) స్వీకరించారు. ఇక ఉత్తమ నటి అవార్డు రాణీ ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందుకున్నారు.ఈ అవార్డుల్లో భాగంగా మొత్తం 22 భాషల్లో 115 సినిమాలను వీక్షించిన జ్యూరీ కమిటీ అవార్డులను ప్రకటించగా, తెలుగు సినిమాలు ఏడు క్యాటగిరీల్లో అవార్డులు దక్కిం చుకున్న సంగతి తెలిసిందే. ఉత్తమ ప్రాంతీ య తెలుగు చిత్రంగా ఎంపికైన 'భగవంత్ కేసరి' దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి అవార్డులను అందుకున్నారు. 'బేబి' చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును దర్శకుడు సాయి రాజేశ్ స్వీకరించగా, ఇదే చిత్రానికి ఉత్తమ నేపథ్య గాయకుడిగా ('ప్రేమిస్తున్నా' గీతం) పీవీఎన్ఎస్ రోహిత్ అవార్డు అందుకున్నారు.'హనుమాన్' సినిమాకు ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్స్ విభాగంలో వెంకట్‌కుమార్, యాక్షన్ కొరియోగ్రఫీకి గాను స్టంట్స్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీతోపాటు ఈ చిత్ర దర్శకుడు ప్రశాంత్‌వర్మ, నిర్మాత నిరంజన్‌రెడ్డి అవార్డులు అందుకున్నారు. బలగం సినిమాలో ని 'ఊరు పల్లెటూరు..' పాటకు ఉత్తమ గీత రచయితగా కాసర్ల శ్యామ్ అవార్డు స్వీకరించారు.

## సందీప్‌రెడ్డి సినిమాలో చాన్స్!

దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్‌లో ఓ సినిమా రూపొందించనున్న సంగతి తెలిసిందే. దీనికి వచ్చే నెల ఖరారైంది. తాను తొలిసారి నిర్మాతగా వ్యవహరి స్తున్న ఈ చిత్రానికి రామ్ గోపాల్ వర్మ శిష్యుడు వేణును దర్శకుడు కాగా, ఇందులో 'మేం ఫేమస్' ఫేమ్ సుమంత్ ప్రభాస్ హీరోగా నటించనున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో యూత్ ఫుల్ కంటెంట్‌తో రానుంది. అధికారిక ప్రకటన త్వరలోనే రానున్న ఈ క్రేజీ ప్రాజెక్టుపై అంతకన్నా ముందే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. తాజాగా అందుతున్న సమాచా రం ప్రకారం ఈ సినిమాలో హీరోయిన్ ఎంపిక కూడా పూర్తయ్యింది. 'మ్యాడ్' బ్యూటీ అనంతిక సనీల్‌కుమార్‌ను ఈ సినిమాలోకి తీసుకున్నారట. ఇటీవల దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి రూపొందించిన '8 వసంతాలు'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన అనంతిక..

## నాలుగుసార్లు చనిపోయి ఉండేవాన్ని

రిషబ్ శెట్టి భారీ ప్రాజెక్ట్ 'కాంతార: చాప్టర్ 1'. రిషబ్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా 'కాంతార'కు ప్రీక్వెల్‌గా రూపొందుతోంది. ఈ సినిమాను హెూంబాలే ఫిల్మ్స్ నిర్మిస్తుండగా రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. అక్టోబర్ 2 ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై వస్తున్న రూమర్స్‌పై రిషబ్ స్పం దించారు. "నో స్మోకింగ్, నో ఆల్కహాల్, నో మీట్ అనే పోస్టర్ చూసి నేను షాక్ అయ్యాను.అది ఎవరో ఉద్దేశపూర్వకంగానే సృష్టించిన ఫేక్ పోస్టర్ అని తేలింది" అని తెలిపారు. రిషబ్ షూటింగ్ విశేషాలు పంచుకున్నారు. 'ఈ సినిమా కోసం టీమ్ అంతా సొంత సినిమాలాగా భావించి విశ్రాంతి లేకుండా శ్రమించారు. నాకు నాలుగు సార్లు ప్రమాదం జరిగింది. అప్పుడే నేను చనిపోయి ఉండేవాడ్ని. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ సినిమా పూర్తయింది" అని తెలిపారు.



## కౌగిలై ఖాళీ నింపుదామా..

సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న తాజా మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా'. ప్రముఖ స్టలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. పీపుల్‌మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇందులో సిద్దూకు జోడీగా రాశీ ఖన్నా, శ్రీనిధిశెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'మల్లిక గంధ..' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.సిద్దూ, రాశీ ఖన్నా కలిసి అలరించిన క్లాసిక్ లవ్ నంబర్ ఇది. తాజాగా సెకండ్ సింగిల్ 'సొగసు చూడతరమా..'ను హీరోయిన్ నయనతార లాంచ్ చేశారు. సిద్దు, శ్రీనిధిశెట్టిలపై చిత్రీకరించిన గీతమిది. సొగసు చూడతరమా.. చాలదే సమయమాపగలమా.. ప్రేమతో సులువు కాదులేమా..కౌగిలై ఖాళీ నింపుదామా..' అంటూ సాగుతున్న ఈ పాటలో సిద్ధు, శ్రీనిధి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. తమన్ స్వరపరిచిన ఈ గీతానికి కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, కార్తీక్ ఆలపించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 17న ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి డీవోపీ: జ్ఞానశేఖర్ వీఎస్‌బీ ఎడిటర్: నవీన్ నూలి.



## మోదీ బయోపిక్ హీరో లుక్ ఇదే



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ 'మా వందే' పేరుతో రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ మోదీ జీవిత విశేషాలతో తెరకెక్కుతున్న ఈ బయోపిక్‌కు క్రాంతికుమార్ సీహెచ్ దర్శకత్వం వహిస్తున్నారు. సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై వీర్‌రెడ్డి ఎం నిర్మిస్తున్నారు.సోమవారం హీరో ఉన్ని ముకుందన్ పుట్టినరోజు. ఈ సందర్భం గా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. మోదీ పాత్రలో ఉన్ని ముకుందన్ లుక్ ఆకట్టుకుంటోంది. అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ వంటి అంతర్జాతీయ ప్రమాణా లతో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండి యా భాషలతోపాటు ఇంగ్లీష్‌లోనూ విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్‌బీ డీవోపీ: కేకే సెంథిల్‌కుమార్‌బీ యాక్షన్: కింగ్ సోలొమన్‌బీ ఎడిటిం గ్: శ్రీకర్ ప్రసాద్‌బీ ఆర్ట్: సాబు సిరిల్‌బీ నిర్మాత: వీర్‌రెడ్డి ఎంబీ రచనాదర్శకత్వం: క్రాంతికుమార్ సీహెచ్.

## మంచికి చెడుకు మధ్య పోరాటమే మర్దానీ3



2014లో 'మర్దానీ', 2019లో 'మర్దానీ2' ఎంతటి విజయాలను నమోదు చేశాయో సినీప్రియులకు చెప్పక్కర్లేదు. ఈ ఐకానిక్ ఉమెన్-కాప్ ఫ్రాంచైజీలో భాగంగా వస్తున్న చిత్రమే 'మర్దానీ3'. ఇందులో తనకు ఎంతో ఇష్టమైన, ప్రేమించిన డేర్ డెవిల్ పోలీస్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో మరోసారి కనిపించనున్నారు రాణి ముఖర్జీ. అభిరాజ్ మినావాలా దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.శరన్నవరాత్రోవ్సవాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఈ సినిమా నుంచి పోస్టర్‌ను విడుదల చేసింది. మంచికి, చెడుకు జరిగే పోరాటాల్ని ఈ సినిమాలో చూపించ నున్నారు. మహిషాసురమర్దిని శక్తిని తెలిపే 'అయిగిరి నందిని' శ్లోకంతో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఓ కేసును పరిష్కరించడానికి తన ప్రాణాలను పణంగా పెట్టే శివానీ సంకల్పం ఎలాంటిదో చెప్పకనే చెబుతోంది పోస్టర్. ఈ సినిమా 2026న ఫిబ్రవరి 27న రిలీజ్ కానుంది.